# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 15 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 25 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం



**సంపన్నులను కలవర పెడుతున్న ధరలు**

**లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర**

2

సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.

## సంస్కరించినా... ఆగని వంచన



**పేదల బియ్యానికి రౌడీల గ్రహణం**

**నిరుపేదల సౌలభ్యంతో పాటు అవకతవకల్ని అరికట్టాలని ప్రజాపంపిణీ విషయంలో సియం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది.ఈమేరకు ఇదివరకు గల దొడ్డుబియ్యం పథకాన్ని సన్నబియ్యం పథకంగా సంస్కరించింది. అయినా జగిత్యాల జిల్లాలో ఏండ్లతరబడి పాతుకుపోయిన ఒకరిద్దరి దందా మాత్రం ఆగటంలేదు. సదరు పథకాన్ని సర్కారు ఎంత సంస్కరించినా తమ వంచన మాత్రం ఎవరూ ఆపలేరన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబరు 14 (నినాదం):**

**గుంజపడుగు టూ వెల్గటూరు**

**రైస్ మిల్లు మాటున రేషన్ స్మగ్లింగ్**

**ఆపాల్సిన అందరిపైనా ఆరోపణలే!**




ప్రతినెలా వేలాది క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయల్ని జేబులో వేసుకుంటున్నారు. జిల్లాలోని గుంజపడుగు మాఫియా అమ్మితే వెల్గటూరుకు చెందిన కొన్ని మిల్లులు కొంటున్నట్లు తెలిసింది. ప్రశ్నిస్తే ఈ మాఫియా ఎలాంటి భౌతిక దాడులకూ వెనుకాడరట.

**బీహార్ తరహాలో ఆర్గనైజ్డ్ క్రైమ్ .....**

జిల్లాలోని గొల్లపల్లిమండలం గుంజపడుగు గ్రామం రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు శాస్వత అడ్డాగా మారింది.వరుసకు బంధువులైన ఇక్కడి ఓ ఇద్దరు వ్యక్తులు సదరు దందాలో ఆరితేరారు. మాఫియాగా మారి సుమారు వందమంది కిరాయి రౌడీలను రెడీచేసుకున్నారు. ఇంకేం సదరు రౌడీలు కత్తులు,కర్రలు తదితర మారణాయుధాలతో వీరి దందాకు గస్తీ కాస్తుంటారు.ఎవరైనా ఎదురైతే దాడులకు సైతం వెనుకాడరని స్థానికులు చెబుతున్నారు.

**వెల్గటూరు కేంద్రంగా స్మగ్లింగ్...**

ఇలా గుంజపడుగునుండి కొనుగోలుచేసిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు వెల్గటూరులోని ఓ మిల్లులో నిల్వ చేస్తారు. ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR CMR)లు బాకీ ఉన్న దొంగ మిల్లర్లు ఈ వెల్గటూర్ మాఫియాను ఆశ్రయిస్తారు. ఆపై రేటు కుదుర్చుకుని ఆ మిల్లర్లకు చెందిన లారీల్లోనే రాత్రిపూట లోడింగ్ చేసి పంపిస్తారు. అటుపై పాసింగ్ తదితర ఏ మేనేజ్మెంటుతో వెల్గటూరు మాఫియాకు సంబంధం ఉండదు. ఈ విధంగా అందరి సహకారంతో ఇక్కడి రేషన్ మాఫియా ప్రభుత్వ ఖజానాకు కోట్లల్లో చిల్లుపెడుతోంది. కనుక ఇప్పటికైనా సంబంధిత శాఖల రాష్ట్రస్థాయి బాధ్యులు ఈ వ్యవహారంపై దృష్టిసారించాలని,తమ అభిమాన సిఎం రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేరేలా చూడాలని పెద్ద ఎత్తున డిమాండ్ వ్యక్తమవుతోంది.

## అజ్ఞాతం వీడి... ఆయుధం వదిలి లొంగిపోయిన మల్లోజుల

**నాడు పీపుల్స్‌వార్... నేడు మావోలో కీలకపాత్ర**

**మావోల చరిత్రలోనే సంచలనం**





2

మావోయిస్టు పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం సృష్టిస్తూ సీపీఐ (మావోయిస్ట్) పొలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను అజ్ఞాతం వీడి ఆయుధం వదిలి పోలీసులకు లొంగిపోయాడు. మంగళవారం మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మల్లోజుల తో పాటు మరో అరువై మంది మావోయిస్టు పార్టీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచలనం రేపింది.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం)

## ఆయుధాలు వీడేలా ఆపరేషన్ లొంగిపోయిన వారికి చేయూత



**ఎస్పీ ఎదుట 6గురు మావోయిస్టులు లొంగుబాటు**

ఈ ఏడాదిలో వీరితో కలిపి 326కి చేరిన సంఖ్య..

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

శాంతియుత జీవనం గడపాలని విజ్ఞప్తి చేస్తున్నాం..

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్

12

## మాగంటి సునీతకు బీ ఫామ్

**అందజేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**



హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్‌కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, ..మిగతా 2లో



శ్రీసన్ ఫార్మసీ కంపెనీ

## లైసెన్సు రద్దు

**దగ్గు మందు మరణాలతో తమిళనాడు నిర్ణయం**

చెన్నై, (నినాదం): శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సును తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ శాఖ రద్దు చేసింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ చేస్తున్న ఆ కంపెనీ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు డ్రగ్స్ శాఖ వెల్లడించింది. కోల్డ్రిఫ్ దగ్గుమందులో ప్రాణాంతకమైన డైఇథలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. 2

## ఏకపక్షంగా హైకోర్టు స్టే

**రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు**

**బంద్‌తో బీసీల ఆకాంక్షను వెల్లడిస్తాం**

**బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ఆర్.కృష్ణయ్య**



**హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం): బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. తామంతా రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నోటికాడ బుక్క ఎత్తిపోయిందన్నారు. ఇది తమను ఎంతగానో ఆందోళనకు గురిచేసిందన్నారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు.**

బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల ..మిగతా 2లో

## ప్రైవేటు బస్సులో మంటలు 12 మంది సజీవ దహనం

**రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం**



**రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 12 మంది సజీవ దహనం అయ్యారు. మరో 16 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో మంటలు చెలరేగడంతో.. వాటి నుంచి తప్పించుకునేందుకు ప్రయాణికులు.. కిటికీల్లో నుంచి బయటికి దూకేశారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.**

**- జైసల్మేర్, అక్టోబర్ 14 (నినాదం)**

రాజస్థాన్‌లో ఓ ప్రైవేటు బస్సు.. మంటల్లో కాలి బూడిదైంది. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సులో మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఇక ప్రమాద సమయంలో బస్సులో 57 మంది ప్రయాణిస్తున్నట్లు ..మిగతా 2లో



నీటిపారుదల శాఖలో

## భారీ కుదుపు

**106 మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ**

హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం): నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యయహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజనీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజనీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. 2

## 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

**బీసీలకు అండగా జీవో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ**

హైకోర్టు జీవోను కొట్టేయడం బాధాకరం

సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపించేందుకు సిద్ధం

అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పీసీసీ చీఫ్

2





కాకినాడ సెజ్ నుంచి

## రైతులకు భూముల అప్పగింత

2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజిస్ట్రేషన్

డిప్యూటీ సీఎం పవన్ చొరవతో సాకారం

5

## ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు విశాఖకు గూగుల్

**సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి**

**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు**



ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.




విశాఖలో గూగుల్ సెంటర్

## వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

**సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు**

5



## మాగంటి సునీతకు బీ ఫామ్

మొదటి పేజీ తరువాయి...

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.

## మాగంటి సునీతపై అనుచిత వ్యాఖ్యలు

**మహిళలకు పొన్నం, తుమ్మల క్షమాపణలు చెప్పాలి**

**ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం):** 'మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా..?' అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. వాళ్లు చనిపోతే వాళ్ల భార్యలు ఏడుస్తారో లేదో మంత్రులే చెప్పాలన్నారు. తెలంగాణ మహిళలకు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా, చిల్లరగా మాట్లాడారని తాతా మధు విమర్శిం చారు. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకరమన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారని, కానీ ఇలా నీచంగా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. మేయర్ విజయలక్ష్మిని, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారని మధు మండిపడ్డారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు.. రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారని ఆరోపించారు.




## బిఆర్ఎస్‌లోకి పలువురు చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్**

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అలీ మస్కతి, టీడీపీ సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే లక్ష్యంతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. మస్కతి, షకీలారెడ్డి చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ చేరికల సందర్భంగా కేటీఆర్‌తో మాజీ మంత్రులు మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, పార్టీ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, రాజీవ్ సాగర్, తుంగబాలు తదితరులు ఉన్నారు.

## నీటిపారుదల శాఖలో భారీ కుదుపు

మొదటి పేజీ తరువాయి...

బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

## అజ్ఞాతం వీడి... ఆయుధం వదిలి
# లొంగిపోయిన మల్లోజుల

మొదటి పేజీ తరువాయి...



కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పోలీసులు, భద్రతా బలగాలు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కగార్' ఇప్పటికే తీవ్ర రూపం దాల్చిన విషయం తెలిసిందే. వరుస ఎన్‌కౌంటర్లలో వందల కొద్దీ మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలోనే ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ తాము ఆయుధాలు వదిలి పెట్టేందుకు సిద్ధమని ప్రతికా ప్రకటన చేసి మావోయిస్టు పార్టీలో కలకలం రేపగా, ఇటు పోలీసులు, అటు ప్రజల్లో ఉత్కంఠకు దారి తీసింది. ఆయన నిర్ణయానికి ఛత్తీస్‌గఢ్‌తో సహా దేశంలోని ఇతర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని కేడర్లు సైతం మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

**ఇదీ మల్లోజుల ప్రస్థానం...**

మల్లోజుల వేణుగోపాల్ పూర్వ పీపుల్స్‌వార్ గ్రూపులో భూపతి, సోనూ, మాస్టర్, అభయ్ వంటి పేర్లతో పని చేశారు. అదేవిధంగా మావోయిస్టు పార్టీలో చేరాక మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీకి అధిపతిగా ఉన్నారు. దక్షిణ భారత దేశంలోని పశ్చిమ కనుమలకు రెండు వైపులా, కేరళలోని గోవా నుంచి ఇడుక్కి వరకు ఉన్న గెరిల్లా జోన్‌ను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీలో చెరుకూరి రాజ్‌కుమార్ (ఆజాద్) మరణం తరువాత ఆయన సీపీఐ (మావోయిస్టు) పార్టీకి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. అతను పార్టీలో ప్రచురణల విభాగంలో నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. ఏప్రిల్ 2010 దంతెవాడ ఘటనలో 76 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్సు కు చెందిన పోలీసుల మరణానికి వెనుక మల్లోజుల హస్తం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానించాయి. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు మల్లోజులపై భారీ ఎత్తున రివార్డులు ప్రకటించారు. మల్లోజుల కోటేశ్వర రావు అలియాస్ కిషన్‌జీ మరణం తరువాత వేణుగోపాల్ రావు పశ్చిమ బెంగాల్‌లో ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా జరిగిన 'లాల్‌గర్' ఉద్యమానికి నాయకుడిగా నియమితులయ్యారు.

**ఎన్‌కౌంటర్‌లో అన్నను కోల్పోయి..**

మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో నిరుపేద కుటుంబంలో జన్మించారు. అన్న మల్లోజుల కోటేశ్వర రావు (కిషన్‌జీ)ను విప్లవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మావోయిస్టు పార్టీలో చేరి అత్యంత కీలకంగా వ్యవహరించారు. 2011 నవంబరు 24న బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మల్లోజుల కోటేశ్వర రావు అలియాస్ కిషన్‌జీ మృతి చెందారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో మావోయిస్ట్ కమాండర్ అయిన మల్లోజుల వేణుగోపాల్ భార్య తారా కూడా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ఆమె గడ్చిరోలి రీజియన్‌లో మోస్ట్ వాంటెడ్ నక్సల్స్ లిస్టులో కూడా ఉన్నారు.

**పార్టీ విధానాలపై అసంతృప్తి...**

కొద్దిరోజుల కిందట తన సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. ఆ తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నానని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించిన కొద్ది రోజుల్లోనే ఆయుధాలు వీడి తన అనుచరులతో పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీంతో మల్లోజుల వేణుగోపాల్‌రావు అజ్ఞాతజీవితానికి తెరపడినట్లు అయింది.

## శ్రీసన్ ఫార్మసీ కంపెనీ
# లైసెన్సు రద్దు

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 21 మంది చిన్నారుల మృతికి కారణమైన ఆ ప్రాణాంతక ఔషధం ఆ దగ్గుమందులో ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు సర్కారు 2011లో శ్రీసన్ ఫార్మసీ కంపెనీకి దగ్గుమందు తయారీకి లైసెన్సు జారీ చేసింది. 2016లో ఆ లైసెన్సుకు రెన్యూవల్ చేశారు. శ్రీసన్ కంపెనీ లైసెన్సు రద్దు చేసి, దాన్ని పూర్తిగా మూసివేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర డ్రగ్ తయారీ కంపెనీలపై తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు శ్రీసన్ ఫార్మసిట్యుకల్స్‌తో పాటు కొందరు డ్రగ్ అధికారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టింది. మధ్యప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ శాఖ అక్టోబర్ ఒకటో తేదీన తమిళనాడు అధికారులకు ఆ దగ్గు మందుపై అలర్ట్ జారీ చేసింది. కోల్డ్రిఫ్‌తో పాటు అయిదు రకాల ఉత్పత్తులను చెన్నై ల్యాబ్‌లో పరిశీలించారు. దగ్గు సిరప్‌లో ప్రాణాంతకమైన డీఈజీ ఉన్నట్లు గుర్తించారు. అక్టోబర్ 9వ తేదీన మధ్యప్రదేశ్ పోలీసులు కంపెనీ ఓనర్ రంగనాథన్‌ను అరెస్టు చేశారు. 2023లో సరైన రీతిలో తనిఖీలు నిర్వహించని ఇద్దరు తమిళనాడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కూడా సస్పెండ్ చేశారు.

## ప్రైవేటు బస్సులో మంటలు
# 12 మంది సజీవ దహనం

మొదటి పేజీ తరువాయి...



ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఇక ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్న పిల్లలు, నలుగురు మహిళలు సహా ఇప్పటివరకు మొత్తం 12 మంది సజీవ దహనం అయ్యారు. బస్సులో మంటలు వేగంగా వ్యాపించడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. గాయపడిన వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ఆ బస్సులో తాహయట్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఆ ప్రైవేట్ బస్సులో మొత్తం 57 మంది ప్రయాణికులు ఉన్నారు. జైసల్మేర్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బస్సు బయలుదేరగా.. సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత.. తాహయట్ గ్రామం వద్ద బస్సు వెనుక భాగం నుంచి పొగ రావడాన్ని బస్సులోని ప్రయాణికులు గమనించారు.

అయితే చూస్తుండగానే.. క్షణాల్లోనే మంటలు మొత్తం బస్సును చుట్టుముట్టాయి.ప్రమాదం గురించి తెలియగానే.. సమీపంలోని గ్రామస్తులు, వాహనదారులు ఆ బస్సు వద్దకు చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. గాయపడిన వారిని 3 అంబులెన్స్‌ల్లో జైసల్మేర్‌లోని జవహీర్ ఆస్పత్రికి తరలించారు.

మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక బస్సు మంటల్లో కాలిపోతున్న దృశ్యాలను స్థానికులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తెగ వైరల్ అవుతున్నాయి. అందులో మంటలు భారీ ఎత్తున ఎగిసిపడుతుండగా.. దట్టమైన పొగతో ఆ ప్రాంతం మొత్తం నల్లగా అలుముకుపోయింది.

గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే బస్సులో ఒక్కసారిగా ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడానికి గల కారణాల ఏంటి అనేది ఇంకా తెలియరాలేదు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏకపక్షంగా హైకోర్టు స్టే

మొదటి పేజీ తరువాయి...

18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని ప్రశంసించారు. తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.






## గురుకులాలకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు

**రేవంత్ మాటలు నమ్మశక్యంగా లేవు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం):** గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమిషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు. 'కమిషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు. గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియ జేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ



ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42? రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ మంగళవారం భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## రిజర్వేషన్లు బిసిల హక్కు

**ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు**

**కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి**

**తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం**

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నినాదం):** రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు. మానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు. స్టే ఇవ్వడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను లాక్కుందని వ్యాఖ్యానించారు. బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందన్నారు.

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

మొదటి పేజీ తరువాయి...



మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# తెలుగు భాషా శిక్షణ సర్టిఫికేట్ పంపిణీ



హైదరాబాద్, (నినాదం): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ నగర్ ప్రాంతీయ కార్యాలయం 11 ఫిబ్రవరి 2025 నుండి తెలుగుయేతర మాట్లాడే సిబ్బందికి ప్రాంతీయ భాషా తెలుగు పరిజ్ఞానం కోసం 'తెలుగు భాషా శిక్షణ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని కోసం సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంబంధిత శిక్షణ కార్యక్రమాన్ని బ్యాంక్ హిందీ ప్రచార్ సభ, హైదరాబాద్ సహకారంతో నిర్వహించింది. మహబూబ్‌నగర్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయ ఆడిటోరియంలో ఈశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. హైదరాబాద్ హిందీ ప్రచార సభ ప్రధాన మంత్రి ఎస్. గబువల్లి, సభ్యాసు సహవాదారు అధితి జె. వెంకట్రామ్ నరసింహరెడ్డి, కన్వీనర్ శృతికాంత భారతి, తెలంగాణ హిందీ ప్రచార సభ మంత్రి, శిక్షణ ప్రొఫెసర్, ఎ.కె. రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ మహబూబ్ నగర్ ఎ. మురళీ కృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. డిప్యూటీ ఏరియా హెడ్ బి.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రాంతంలో ఉన్న అధికారులకు తెలుగు నేర్చుకోవడానికి ఇది మంచి అవకాశమని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని గరిష్టంగా సద్వినియోగం చేసుకోవాలని అధికారులందరినీ ప్రోత్సహించారు. గణనీయమైన సహకారం అందిస్తారు. హైదరాబాద్‌లోని హిందీ ప్రచార్ సభ మద్దతుకు ఏరియా హెడ్ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో హైదరాబాద్ హిందీ ప్రచార్ సభ ప్రధాన మంత్రి ఎస్. గబువల్లి కూడా ప్రశంసించారు.

## ఆర్ఎల్ నగర్లో వృధా అవుతున్న నీరు, పట్టించుకోని అధికారులు..

అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ఆగ్రహం




కీసర, అక్టోబర్ 14, (నినాదం) : కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ ఆర్ ఎల్ నగర్ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రధాన రోడ్డుపై గత కొన్ని నెలల నుండి మంచినీరు రోడ్డుపై పారుతూ వృధా అవుతున్న పట్టించుకున్న దాకలే లేకుండా పోయింది. స్థానిక కాలనీవాసుల వివరాలు ప్రకారం ఆర్ఎల్ నగర్ ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ నీరు సంబంధించి చాంబర్ గుండా గత కొన్ని నెలల నుండి నీరు రోడ్డుపై నుండి పారుతూ వృధా అవుతుందంతో రోడ్డు గుండా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అదే రహదారి గుండా స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఎప్పుడూ తిరుగుతున్న ఆ వృధా అవుతున్న నీరు కంటికి కనిపించట్లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. అలాగే దాని పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్ వారు కూడా పట్టించుకోవడంలేదని, వారు వృధా అయిన నీరు తమ వ్యాపార నిమిత్తం ప్రయోజనాలకు వాడుకోవడం వల్ల వారు తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు దీనిపై తక్షణమే చర్యలు తీసుకొని వృధా అవుతున్న నీటి ఛాంబర్ను మరమ్మత్తు చేపించి, వృధా అవుతున్న నీరును అరికట్టాలని కోరుచున్నారు.

## ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామి నియామకం

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తామని వ్యాఖ్య



మహేశ్వరం అక్టోబర్ 14 (నినాదం) : ఆర్టీఐ (సమాచార హక్కు) చట్టంపై అవగాహన పెంచేందుకు పని చేస్తున్న 'ఆర్టీఐ రక్షక్' సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటు, సభ్యుల సమన్వయ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాపోలు లింగస్వామి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ 2005లో అమలులోకి వచ్చిన ఆర్టీఐ చట్టం, పారదర్శక పాలనకు పునాది. అయితే చాలచోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తు న్నాయి. ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తోందన్నారు. ప్రజలందరికీ ఈ చట్టంపై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరఫున కార్యకర్తలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడతాం. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలి. అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు. అలాగే నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్,ఆర్టీఐ రక్షక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చెరువుల సంరక్షణ, సుందరీకరణకు కృషి

పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువుకు మహర్దశ పట్టనున్నదని, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయమని, చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు కృషి చేపట్టనున్నట్లు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. మంగళవారం హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ, పునరుద్ధరణ పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్, సుదేశ్ సి ఎస్ ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ రాచమల్ల పవన్‌కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీమతి రాచమల్ల నిర్మల (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 4-75 భగీరథ్‌పేట్ రేగొండ, రేగొండ రూరల్, రేగొండ, తెలంగాణ, భారతదేశం-506345. రుణ ఖాతా నెం.లు AP/WGL/WRNG/A000000816 & CO/CPC/CPOF/A000006773 | 07.07.2025 Rs.11,54,251/- | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: జయశంకర్ భూపాల్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద రిజిస్ట్రేషన్ జిల్లా జయశంకర్ భూపాలపల్లి పరిధిలోని జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా, రేగొండ (ఆర్‌సిసి 633-06) మండలం, భగీరథిపేట్ గ్రామం వద్ద ఉన్న 297.00 చ.గలు లేదా 248.49.05 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 4-75 గల ఖాళీ ప్రదేశముతో గృహం యావదాస్తి. సరిహద్దులు తూర్పు: ఆర్.రవిందర్ యొక్క ఓపెన్ ప్లేస్, పశ్చిమం: జిపి రోడ్, ఉత్తరం: పెద్ద లక్ష్మయ్య ఇంటి నెం.4-74, దక్షిణం: రోడ్. | | |
| 2 | 1. శ్రీ మంద రమేష్ (రుణగ్రహీత), 2. శ్రీమతి మంద సరిత (సహ రుణగ్రహీత). నివాసం: ఇంటి నెం. 51-5-139 (కొత్తది) (పాత జి.పి. ఇంటి నెం.5-65/1) గ్రామం: వంగపహాడ్ మండలం: హసన్‌పర్తి, జిల్లా: వరంగల్ అర్బన్, వంగపహాడ్, వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506006. రుణ ఖాతా నెం.లు AP/WGL/WRNG/A000000234 & AP/WGL/WRNG/A000000795. | 07.07.2025 Rs.12,44,008/- | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: ఎస్.ఆర్.ఓ. వరంగల్ (ఆర్.ఓ.) పరిధిలోని తెలంగాణ, వరంగల్ అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మండలం, వంగపహాడ్ గ్రామం వద్ద ఉన్న డోర్ నెం. 51-5-139 (పాత జి.పి.ఇం.నెం. 5-65/1) గల 312.88 చ.గ.ల విస్తీర్ణము గల భూమి పై నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పి.చంద్రమౌళి యొక్క ఇల్లు, పశ్చిమం: ఎ.రాజేష్ యొక్క ఇల్లు, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 20'-0" వెడల్పు రోడ్డు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 15-10-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



IN THE COURT OF THE HONBLE II ADDL.JUNIOR CIVIL JUDGE AT: MEDCHAL-MALKAJGIRI
(LB Nagar Court premises)
OS.No. 1104 OF 2025

BETWEEN:-
Smt. Masuram Vandana, W/o. Late, Ranganath Masuram Age about 42 Years, Occ: House Wife R/o H.No. 4-1-216/26/202, Delight Residency, St No.2 Karthikeya Nagar, Nacharam, K.V. Ranga Reddy, Telangana 500 076.
...Plaintiffs
1. The Tahsildar Uppal Mandal, Medchal-Malkajgiri
2. All Other concerned
... Defendants
AND
To.
All Concerned,

Whereas the above named plaintiff filed the above suit to declare her as legal heirs of Late Mr.Masuram Ranganath and suit is posted to 03/11/2025 at 10.30 am for your appearance. For objections/claims. If no objections are received on the said date, the matter will be decided on merits.

(BY ORDER OF COURT)
G.RAMYAKUMARI
ADVOCATE
# 8-3-324, 5E, Krishna Apartment
Ameerpet, Hyderabad-73.
Cell: 9000999831



यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India — भारत सरकार का उपक्रम A Government of India Undertaking

## నార్కెట్‌పల్లి బ్రాంచ్ (SOL ID: 11922) - మహబూబ్‌నగర్ రీజియన్

మొబైల్ నెం. 9959198004,
ఇ-మెయిల్ ఐడి: ubin0911925@unionbankofindia.Bank

REF: 11922/SARFAESIA/SALE NOTICE/39375933/2025-26 DATE: 10.10.2025

### అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)

దిగువవారికి: దరఖాస్తుదారు/రుణగ్రహీత: శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ తండ్రి రాజవరపు వీరయ్య, చిరునామా-1: ఇంటి నెం. 6-2-430/2, శ్రీ నగర్ కాలనీ, ఎన్‌జి కాలేజ్, హైదరాబాద్ రోడ్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, చిరునామా-2: ఇంటి నెం. 6-120-6-293, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, మొబైల్ నెం. 9949981524. సహ-దరఖాస్తుదారు: శ్రీమతి రాజవరపు భూలక్ష్మి భర్త రాజవరపు వెంకట సుబ్బారావ్, చిరునామా-1: ఇంటి నెం. 6-2-430/2, శ్రీ నగర్ కాలనీ, ఎన్‌జి కాలేజ్, హైదరాబాద్ రోడ్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, చిరునామా-2: ఇంటి నెం. 6-120-6-293, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ జిల్లా, తెలంగాణ- 508001, మొబైల్ నెం. 7013595788.

సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ తండ్రి రాజవరపు వీరయ్య కి చెందిన ఆస్తి అమ్మకము.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 11922-నార్కెట్‌పల్లి బ్రాంచ్, నల్గొండ జిల్లా-508254 వారు తేది: 10-06-2025 తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేది: 03-09-2025న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

ఆస్తి యొక్క వివరణ

శ్రీ రాజవరపు వెంకట సుబ్బారావ్ తండ్రి రాజవరపు వీరయ్య కి చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం-508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, అర్జలబాయి ఏరియా, ఇండస్ట్రియల్ ఆర్‌టిఏ ఆఫీస్ ఏరియా, బ్లాక్ నెం. 3, వార్డు నెం. 10 వద్ద సర్వే నెం. 1554లో రెసిడెన్షియల్ జోన్ లోపల 112.50 చ॥గ॥లు = 94.06 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2 (ఉత్తర భాగము) లోని నివాస భూమి మరియు భవనము, ఇంటి భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పడమర: 25'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: ప్లాట్ నెం. 2లోని భాగము.

తేది: 10.10.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: నల్గొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్కెట్‌పల్లి బ్రాంచ్



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

## బ్యాంక్ ఆఫ్ బరోడా

చార్మినార్ బ్రాంచ్
22-7-294, పోస్ట్ ఆఫీస్ నిజాంబాగ్, జూబ్లీ దగ్గర, దేవాన్ దేవ్డి, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500002

### స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

తనఖా క్రింద పెట్టిబడిన చారాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారి అధీకృత అధికారి అయిన సెక్యూర్డ్ క్రెడిటార్ వాటిని స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన ఖాతా/లులలోని బకాయి మొత్తములను వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో", మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాదిపదికన అమ్మబడును. రుణగ్రహీత/లు/తనఖాదారు/హామీదారు/లు/సెక్యూర్డ్ ఆస్తి/లు/బకాయిలు/రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు/ హామీదారు/లు/ తనఖాదారు పేరు & చిరునామా | తెలిసినంత వరకు తాకట్టురుణభారాలు ఏవైనా ఉంటే చరాస్తికి సంక్షిప్త వివరణ ఇవ్వండి | మొత్తం బకాయిలు | ఇ-వేలం తేది ఇ-వేలం సమయముకు ప్రారంభ సమయం & ఆఖరి సమయం | 1. రిజర్వు ధర, 2. ధరావత్తు (ఇఎండి) 3. బిడ్డు పెంపుదల మొత్తం | స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మకంగా /భౌతికంగా) | ఆస్తి తనిఖీ తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | మహ్మద్ బుర్హాన్, 12-116/8, హబీబ్ కాలనీ, షాహీన్ నగర్, బాలాపూర్, హైదరాబాద్-500005 | Reg. No. TS07HJ9208 Chassis No. MZBEP812LLN137414H Engine No. G4FLLV053754 Model: 2020 Colour: clear white Vehicle Details: KIA seltos smartstream G 1.5 6MT HTK BSVI | రూ. 7,01,000/- (రూపాయలు ఏడు లక్షల ఒక వెయ్యి మాత్రమే) + 01.10.2025 నుండి వర్తించని వడ్డీ మరియు దానిపై ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే. | 31.10.2025 సమయము: మ. 02.00 గం॥ల నుండి సా. 06.00 గం॥ల వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కటి 10 ని॥ల ఆటో సమయం పొడిగింపుతో) | 1. రూ. 6,30,000/- 2. రూ. 63,000/- 3. రూ. 5,000/- | భౌతికంగా | 28.09.2025 న ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు |

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ లింక్ https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.comకు అనుసంధానం చేస్తూ రిఫర్/విజిట్ చేయడమైనది మరియు ఔత్సాహిక బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం. 7993316541, మొబైల్ నెం. 7993316620కు సంప్రదించవచ్చును.

తేది: 13.10.2024 (శ్రీ సింగ్ కృష్ణ దేవ్)
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



Chola Enter a better life

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, తమిళనాడు

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల యొక్క అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తుల)లను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీతలు / తనఖాదారులు (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేది & సమయం |
| 1. | లోన్ ఖాతా నెం(లు): HL21AON000115813 1. శ్రీ/శ్రీమతి ఏదుల కిరణ్ కుమార్ (అలియాస్) ఏదుల కుమార్ 2. శ్రీ/శ్రీమతి సిహెచ్ సంధ్యా రాణి (అలియాస్) సిహెచ్ రాణి చిరునామా: ఇం.నెం. 102/బి, పై గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, బచ్‌పన్ స్కూల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500038. మరియు: ఫ్లాట్ నెం.103, 1వ అంతస్తు, వార్డ్ నెం.03, బ్లాక్ నెం.05, హనుమాన్ నగర్, సూర్యాపేట- మున్సిపాలిటీ, స్వీట్ హోమ్స్, సూర్యాపేట గ్రామం, సూర్యాపేట మండలం మరియు జిల్లా, తెలంగాణ- 508213. | 20.02.2025 నాటికి బకాయి రూ.27,51,806/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై ఒక్క వేల ఎనిమిది వందల ఆరు మాత్రమే) | సూర్యాపేట్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట్ టౌన్ & జిల్లా యొక్క మున్సిపల్ పరిధి క్రింద లయన్స్ ఐ హాస్పిటల్ వెనుక వైపు నివాస ఏరియా మరియు జమ్మిగడ్డ, బ్లాక్ నెం.5, వార్డు నెం.3లోని సూర్యాపేట్ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 134లో ఉన్న 695 చ.గ.ల మొత్తం విస్తీర్ణము గల ప్లాట్ పై నిర్మించబడి ఉండి "స్వీట్ హోమ్స్" సదరు కాంప్లెక్స్ యొక్క మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.103. మొదటి అంతస్తులోని ఫ్లాట్ 103 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్ మరియు లిఫ్ట్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. మొత్తం భూమికి సరిహద్దులు: ఉత్తరం: కె. అమరేందర్ రెడ్డి స్థలం, దక్షిణం: చంద్రశేఖర్ రెడ్డి స్థలం, తూర్పు: వెంకటేశ్వర్లు మరియు ఇతరుల స్థలం, పశ్చిమం: 50-0 వెడల్పు హనుమాన్ నగర్ రోడ్డు. | [illegible] | రూ.41,89,500/- (రూపాయలు నలభై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే) / రూ.4,18,950/- (రూపాయలు నాలుగు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల యాభై మాత్రమే) | 03.11.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేదీ & సమయం: 30.10.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేదీ: 31.10.2025న సా. 05.00 గం॥ల వరకు

*చెల్లింపు తేదీ మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీ కొరకు లేదా బిడ్ డాక్యుమెంట్ పొందుట కొరకు లేదా ఏవైన ఇతర విచారణల కొరకు ఏదేని సహాయం కొరకు షేక్ అల్తాఫ్, ఇ-మెయిల్: <shaikau@chola.murugappa.com>, ఫోన్ నెం. 9966867687 మరియు అంబాల నరేష్, ఇ-మెయిల్: <ambalanaresh@chola.murugappa.com>, ఫోన్ నెం.9701034031/ శ్రీమతి కోమల్ శర్మ, 8870464652 పై చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 13.10.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సూర్యాపేట్, తెలంగాణ. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


## భూమి హద్దులు ఏర్పాటు చేయాలని

# తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

కోర్టు, కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
చేసిన దుండిగల్ తహసీల్దార్
తాసిల్దార్ నిర్లక్ష్యానికి నిరసనగా కార్యాలయం
ముందే గిరిజన యువకుడి ఆత్మహత్యాయత్నం
పోలీసులు చేరుకొని యువకుడికి
న్యాయం జరిగేలా చూస్తామని హామీ



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్-గండిమైసమ్మ తహసీల్దార్ కార్యాలయం ముందు దుండిగల్-1 గాగిల్లాపూర్ తండాకు చెందిన సిద్దు నాయక్(27) అనే యువకుడు మండల తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ తన భూమిని ఒక బడా సంస్థకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తమకు తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకునే ప్రయత్నం చేశాడు. విషయం తెలుసుకుని దుండిగల్ పోలీసులు వెంటనే స్పందించి యువకుడిని వారించి ఆత్మహత్యా యత్నాన్ని విరమింపజేశారు. బాధితులు బానోతు సిద్దు నాయక్, బానోతు స్వాతి తెలిపిన వివరాల ప్రకారం గాగిల్లాపూర్ గ్రామం సర్వే నంబర్ 148/ఇ లో 5గుంటలు, 150/ఇ లోని 2 గుంటలు స్థలం 1950 నుండి తమ వారసుల ద్వారా సంక్రమించింద న్నారు. 2006 లో ఆర్ఆర్ ప్రొసీడింగ్ నంబర్ 2037/06 మా కుటుంబీకు లకు బదిలీ చేశారన్నారు. పట్టా నెంబర్ 614, ద్వారా పాస్ బుక్ 484935, పట్టా నంబర్.615 ద్వారా పాస్ బుక్ నెంబర్.484932 భూదాన్ ల్యాండ్ పేరుతో పాస్ బుక్ లు మంజూరు అయ్యాయన్నారు.పాస్ బుక్ లు ఇవ్వకుండా తమ భూమిని బడా నిర్మాణ సంస్థకు కట్టబెట్టేందుకు తహసీ ల్దార్ ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ భూమి మీద ఆధారపడి మా కుటుంబం జీవిస్తుందని, గతంలో హైకోర్టు ను ఆశ్రయిం చగా హై కోర్ట్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ 2023-96,2023-97 ప్రొసీడిం గ్స్ ప్రకారం భూదాన్ ల్యాండ్ కాదని తేల్చారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహ రించిన అధికారులు 22-ఎ ప్రకారం ప్రొహిబిషన్ లిస్టులో చేర్చారన్నారు. గత సంవత్సరం నవంబర్ 6న, 240074034, 2400740021 నంబర్లతో వినతి దరఖాస్తులు చేసుకున్నప్పుడు మీరు (లంబాడోళ్లు) గిరిజనులు పెద్ద వాళ్ళతో గొడవెందుకు కొంత భూమిని తీసుకొని వదిలేయమని, ప్రస్తుత ఎంఆర్ఓ మతీన్ బెదిరించాడని తెలిపారు. పాస్ బుక్ లు ఇవ్వడా నికి 6 లక్షలు డిమాండ్ చేశారని ఇవ్వనందుకే ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవే దన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు ఆందోళన చేపడుతామన్నారు.



**బాధితుడికి సకాలంలో న్యాయం చేస్తా.**
**దుండిగల్తహసిల్దార్ మతిన్ హామీ.**

తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమిని హద్దులు ఏర్పాటు చేసి సిద్దు నాయక్ కుటుంబానికి న్యాయం చేస్తానని సకాలంలో బాధితుడు కోరిన రెవెన్యూపరమైన ఇబ్బందులను తొలగింప చేసి సహకరిస్తానన్నారు. సిద్దు నాయక్ కోరుతున్న తమ భూమి హద్దులను గుర్తించి కావలసిన రెవెన్యూపరమైన పనులు పూర్తి చేసి న్యాయం చేస్తానని దుండిగల్ తహసిల్దార్ మతిన్ బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

దమ్మపేట, అక్టోబర్ 14(నినాదం): మండల పరిధిలోని మొద్దులుగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని ప్రభాకర్ రావు అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమ్మిత్తం ఎటువంటి అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, సాయిల రామారావు, నరకుల రాఘవరావు, జాలిపర్తి సాంబయ్య, దొడ్డ శ్రీను, సోయం శ్రీను, కూరం రాజు, సున్నం రాము, తదితరులు ఉన్నారు.




SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 10 అక్టోబర్, 2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1. ప్రవల్లిక ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ బి. సాయి కుమార్ తండ్రి నారాయణ, వయస్సు 54 సంవత్సరాలు, నివాసం: ప్లాట్ నెం: 1, కైలాష్ నగర్, బచ్‌పన్ స్కూల్ దగ్గర, చందానగర్, హైదరాబాద్- 500050, ఫోన్ నెం. 9000567352. 2. బాయికాడి సాయి కుమార్ తండ్రి బి. నారాయణ, వయస్సు 54 సంవత్సరాలు, వృత్తి: ప్రింటింగ్ వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం: 305, బ్లాక్-బి, ఎన్‌డిఆర్ ఎస్టేట్స్, కైలాష్ నగర్ కాలనీ, చందానగర్, హైదరాబాద్- 500050, ఫోన్ నెం. 8886394444. 3. టి. వెంక గౌడ్ తండ్రి టి. రామా గౌడ్, వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం: 407, అపెక్స్ సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, మదీనాగూడ, మియాపూర్, హైదరాబాద్- 500049, ఫోన్ నెం. 9704851501. 4. బాయికాడి రేణుక భర్త బి. సాయి కుమార్, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: ప్రింటింగ్ వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం: 305, బ్లాక్-బి, ఎన్‌డిఆర్ ఎస్టేట్స్, కైలాష్ నగర్ కాలనీ, చందానగర్, హైదరాబాద్- 500050, ఫోన్ నెం. 9703028570. 5. కొంపల్లి అంబాస్ గౌడ్ తండ్రి కె. సత్య గౌడ్, వయస్సు 50 సంవత్సరాలు, వృత్తి: సివిల్ కాంట్రాక్టర్, నివాసం: ఇంటి నెం. 3-86, హన్మంతరావుపేట, మెదక్ జిల్లా- 502286, ఫోన్ నెం. 9000756866. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 1,95,153/- (రూపాయలు ఒక లక్ష తొంభై ఐదు వేల నూట యాభై మూడు మాత్రమే) |

AMRPTTF2003140003 - స్థిరాస్తి యొక్క వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మం॥, గుండ్లపోచంపల్లి గ్రా॥ వద్ద హెచ్ఎండిఎ ఆమోదించిన లేఅవుట్‌లోని ఎల్‌పి. నెం. 8686/ఎంపి2/ఎల్‌పిజి/హెచ్ఎండిఎ/2012లోని "శ్రీనివాసం" అను పేరు గల లేఅవుట్‌లో ఉన్న సర్వే నెం. 650 (పి) తో కవర్‌చేయబడి 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 152 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 151, దక్షిణం: ప్లాట్ నెం. 153, తూర్పు: ప్లాట్ నెం. 161, పడమర: 30' వెడల్పు రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్‌ఎఫ్‌ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్‌ఎఫ్‌ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: మేడ్చల్ (మం॥), మల్కాజ్‌గిరి (జిల్లా) సం/- అధీకృత అధికారి
తేది: 10.10.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India — भारत सरकार का उपक्रम A Government of India Undertaking

## మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831) - మహబూబ్‌నగర్ రీజియన్

మొబైల్ నెం. 8688794150,
ఇ-మెయిల్ ఐడి: ubin0813834@unionbankofindia.bank

REF: 13831/SARFAESIA/SALE NOTICE/55280305/2025-26 DATE: 14-10-2025

### అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 19-02-2025 ప్రకారము రుణగ్రహీత/లు, రుణగ్రహీత/దరఖాస్తుదారు: కుమారి అన్నమల్ల లక్ష్మి ప్రసన్న భర్త ఎ దీపక్, చిరునామా-1: ఇంటి నెం. 5-12-651/2, ప్రభుత్వ ఐటిఐ దగ్గర, దుర్గా కాలనీ, మిర్యాలగూడ రోడ్డు, నల్గొండ, తెలంగాణ-508001, చిరునామా-2: మైత్రి కాంప్లెక్స్ ఎదురుగా, ప్రగతి జూనియర్ కాలేజ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508001, మొబైల్ నెం.: 7674083653, ఇ-మెయిల్ ఐడి: AKSHAYASIRIGLASSHOUSE450@GMAIL.COM, సహ-దరఖాస్తుదారు: శ్రీ అన్నమల్ల దీపక్ తండ్రి అన్నమల్ల లింగయ్య, చిరునామా-1: ఇంటి నెం. 5-12-651/2, ప్రభుత్వ ఐటిఐ దగ్గర, దుర్గా కాలనీ, మిర్యాలగూడ రోడ్డు, నల్గొండ, తెలంగాణ-508001, చిరునామా-2: మైత్రి కాంప్లెక్స్ ఎదురుగా, ప్రగతి జూనియర్ కాలేజ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508001, మొబైల్ నెం.: 9493863450.

సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు కుమారి అన్నమల్ల లక్ష్మి ప్రసన్న భర్త అన్నమల్ల దీపక్ కి చెందిన ఆస్తి అమ్మకము.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ వారు తేది: 19-02-2025 తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేది: 22-05-2025న స్వాధీనం చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూల్

తెలంగాణ -508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, గ్రీన్ హిల్స్ దగ్గర, హిల్‌లాక్ ఏరియా, బ్లాక్ నెం. 2 (పాత బ్లాక్ నెం. 3), వార్డు నెం. 6 (పాత వార్డు నెం. 2), సర్వే నెం. 825, ప్లాట్ నెం. 77 (పడమటి భాగము) భాగములో బయానాగా ఉన్న నివాస గృహము యావదాస్తి. డాక్యుమెంట్ ప్రకారం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 77లోని భాగము, పడమర: 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 83. స్థలం ప్రకారం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 77లోని భాగము, పడమర: 30'-0" అడుగుల మొరం రోడ్డు, ఉత్తరం: 30'-0" అడుగుల మొరం రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 83.

తేది: 14.10.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: నల్గొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831)


## చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



నాచారం, అక్టోబర్ 14 (నినాదం) : చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం కాలనీ లో డ్రైనేజ్ (యుజిడి) పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడు తూ పనులు పూర్తయిన తర్వాత వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

## 600 క్వింటాళ్ల బియ్యం సీజ్..

### విచారణ చేస్తున్న విజిలెన్స్ అధికారులు



**పాలేరు అక్టోబర్ 14 (నినాదం):** నేలకొండపల్లి:మండల పరిధిలో కొత్త కొత్తూరు వద్ద ఉన్న దుర్గాభవాని రైస్ మిల్లులో పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యాన్ని అధికారులు కనుగొన్నారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు పౌరసరఫరాల,పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో దాదాపుగా 600 క్వింటాళ్ల వరకు బియ్యం ఉన్నట్లు గుర్తించారు.గుర్తించిన బియ్యం బ్యాగుల్లో నాలుగు రకాల బియ్యం నమూనాలను పరీక్షల నిమిత్తం పంపారు. రేషన్ బియ్యాన్ని పాలీస్ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై విజిలెన్స్ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నారు.పట్టుబడిన రేషన్ బియ్యం ఎక్కడి నుంచి వచ్చినవి,ఎక్కడికి తరలిస్తున్నారు, సహకరించిన వారు ఎవరు అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో విచారణ పూర్తి కానున్న నేపథ్యంలో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.అయితే ఈ విషయమై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల డీటీ నాగలక్ష్మి,మెచ్చా రాంబాబు,టెక్నికల్ అధికారి సునీత,ఎస్సై సంతోష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వజ్ఞ పాఠశాల విద్యార్థుల యోగా ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 12 (నినాదం):** ఖమ్మం వీడీవోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో తమ ప్రతిభను చాటుతూ పతకాల పంట పండించారు.అండర్-8 విభాగంలో పాల్గొన్న ఈ చిన్నారులు స్వర్ణ, రజత పతకాలను కైవసం చేసుకుని పాఠశాలకు, ఖమ్మం జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు. ఆది యోగా పరమేశ్వరా యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మణికొండలోని భాష్యం బ్లూమ్స్ స్కూల్ వేదికగా ఆదివారం ఈ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులతో పోటీపడి, సర్వజ్ఞ విద్యార్థులు తమ యోగాసనాల్లో పరిపూర్ణత, ఏకాగ్రత, సమన్వయాన్ని ప్రతిభావంతంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, మనస్సు,శరీరం,ఆత్మల సమన్వయానికి నిదర్శనం అన్నారు చిన్న వయస్సులోనే మా విద్యార్థులు ఇంతటి నైపుణ్యం ప్రదర్శించడం గర్వకారణం అని ఇది పతకాల విజయం మాత్రమే కాదని క్రమశిక్షణ, ఏకాగ్రత, అంకితభావానికి లభించిన గౌరవం అని అన్నారు.పాఠశాల కరెస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ యోగా అంటే కేవలం శారీరక విన్యాసం కాదు అది మన మనస్సు, శరీరాన్ని ఒకే తాటిపై నడిపించే విలువైన విద్య అని,ఈ విజయానికి శిక్షణ అందించిన యోగా గురువుకు, ప్రోత్సాహం ఇచ్చిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు. భవిష్యత్తులో మా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అన్నారు అనంతరం రాష్ట్ర స్థాయిలో పథకాలను సాధించిన చిన్నారులను పాఠశాల ఛైర్మన్, ప్రిన్సిపాల్స్ ఘనంగా సత్కరించారు.

## 21 నుంచి పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈనెల 21 నుంచి 31 వరకు కమిషనరేటు పరిధిలో పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభమవుతాయని సీపీ సాయి చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని పేర్కొన్నారు. ఈనెల 20న రద్దీ గల ప్రదేశాలలో, ఆర్టీసీ బస్టాండ్లలో, రైల్వే స్టేషన్స్ యందు బ్యానర్స్, హోర్డింగ్స్, పోస్టర్ లు ఏర్పాటు చేస్తామన్నారు. 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అమరవీరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 22న నిజామాబాద్ డివిజన్ లో అమరవీరుల కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. 23న విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తా మన్నారు. 24న ఆర్మూర్, బోధన్ డివిజన్ ల లో అమరవీరుల కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. 25న సైకిల్ ర్యాలీ, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ (డిచ్ పల్లి నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు) ఉంటుందన్నారు. 26న వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామన్నారు. 27న నిజామాబాద్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు అవసరాలను గుర్తి స్తామన్నారు. 28న ఆర్మూర్, బోధన్ డివిజన్లలో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు అవసరాలను గుర్తి స్తామన్నారు. 29న పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. 30న ఆన్లైన్ ద్వారా ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 31న గాంధీ చౌక్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు క్యాండిల్ ర్యాలీ ఉంటుందన్నారు.

# ప్రతి గింజా కొనేలా ప్రణాళిక..

**పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లకు చర్యలు**
**జిల్లాలో 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు..**
**మొత్తం 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా**
**టోకెన్ల ద్వారా కొనుగోలు..**
**ఆధార్ ఓటిపితో రిజిస్ట్రేషన్..**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి, అక్టోబర్14(నినాదం):** వానాకాలం ధాన్యం కొనుగోల్ల ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖాధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని, అందులో సన్నరకం 2,02,862 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 35,315 మెట్రిక్ టన్నులు ఉంటాయని తెలిపారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలను వివరించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, సాధారణ గ్రేడ్ రకానికి రూ.2,369, సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు ప్రతి క్వింటాకు 2889 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ సంచులు వంటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు టోకెన్ల వ్యవస్థ ద్వారా రద్దీ నియంత్రణ చేపట్టాలని, రైతు ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబర్‌కి వచ్చే ఓటీపీ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. గన్నీ సంచులు ఆన్‌లైన్ లో నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, సంచులు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. మన జిల్లాకు పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకను నివారించేందుకు సరిహద్దుల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే ఆన్‌లైన్ లో నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే లేదా ఇతర కారణాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సంబంధిత ఇన్‌చార్జులపై, మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంఎస్‌పి ధరలు, నాణ్యత ప్రమాణాలు, సంబంధిత అధికారుల వివరాలు, సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్నీ సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైతు ఐరిస్ స్కానర్ ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియ పూర్తి అవుతుందని, రైతు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎంఆర్ 2025-26 రబీ సీజన్‌కి సంబంధించిన డెలివరీలను సకాలంలో పూర్తి చేసేలా రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి రుక్మిణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు,డీసీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి బాబురావు, రవాణా శాఖ అధికారి వెంకటరమణ , తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత కమిషనరేట్‌గా మార్చడానికి కృషి

**సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలి**
**నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
**పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** నేరాల నుండి విముక్తి పొందాలంటే ప్రతీ చోట వారి వారి పరిధిలో సి.సి కెమోరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే కొద్ది మాత్రంమైనా నేరాలు అదుపులో పెట్టవచ్చని తద్వారా నేర రహిత కమిషనరేట్ గా మార్చడానికి తమ వంతు కృషి చేసినట్లవుతారని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ జనరద్దీగల ప్రదేశాలు ఎక్కువగా ఉన్నాయని, వాణిజ్య వ్యాపార సముదాయాలు అప్పటి కన్న ప్రస్తుతం చాలా ఎక్కువగా అయ్యాయని, సినిమా దియేటర్లు, బంగారు దుకాణాలు, వస్త్ర వ్యాపారాలు,గ్యాస్ దుకాణాలు, విధ్యాసంస్థలు, కాలేజీలు, యూనివర్సిటీ అపార్టుమెంట్‌లు మొదల గునవి చాలా ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఆ మార్పుకు అనుకూలంగా ఎక్కడ అభివృద్ధి జరుగలేదని, అభివృద్ధి అనేది నేరారహిత సమాజంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని కాని అలా కాకుండా ప్రతి రోజు ఎక్కడో ఒక చోట నేరం జరుగుతునే ఉన్నదని, ఆ నేరం జరిగిన సంఘటన నుండి బయట పడేలోపు మరొక్క సంఘటన జరుగుతుందన్నారు. వీటన్నింటికి సి.సి కెమోరాల ఏర్పాటు వల్ల నేరాలు అదుపు చేయవచ్చన్నారు. నేరాలు చేసేవారు నేరాలు చేయకుండా ఉంటారని, నేరాలు చేసిన వారు ఈ సి.సి టీవి ఫుటేజీల ద్వారా త్వరగా దొరికి వస్తువులు వెంటనే రికవరి అవుతాయన్నారు. ఈ సి.సి కెమెరాల వలన ఈ సి.సి కెమెరాల వలన గతంలో దేశంలో, రాష్ట్రంలో మన నిజామాబాద్‌లో మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎన్నో సంఘటనలలో నేరస్తులను త్వరగా పట్టుకోవడం జరిగిందన్నారు. వీధిలో అవసరం ఉన్న చోట సి.సి కెమోరాలు ఏర్పాటు చేసినట్లయితే ఏలాంటి నేరాలు జరుగ కుండా అరికట్టినవారు అవుతారన్నారు. సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలని, సి.సి కెమెరాల ఏర్పాటులో నాణ్యమైనవి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులని, మీరు దొంగతనాలు జరుగకుండా నివారించే పోలీసులు, ప్రాపార్టీ నియంత్రణ ఒక వ్యక్తి లేదా ప్రాణానికి గాని, ఆస్తికి గాని నివారించే భాధ్యత ప్రతివ్యక్తి యొక్క భాధ్యతన్నారు.

**సి.సి కెమెరాల వలన లాభాలు**

వ్యాపార వాణిజ్య సంస్థలు (బంగారు షాపులు, వస్త్ర దుఖాణాలు, ఎలక్ట్రికల్ షాపులు మొదలగునవి) షాపుల్లో సి.సి కెమోరాలు ఏర్పాటుతో పాటు షాపు బయట కూడా సి.సి కెమోరాలు ఏర్పాటు చేసుకోవాలని,దాని వలన నేరస్తులను తొందరగా పట్టుకోవచ్చున్నారు. వీటి వలన దొంగిలించబడిన వస్తువులు తొందరగా రికవరి అవుతాయి. సమయం చాలా ఆదా అవుతుందన్నారు. ర్యాలీలు జరిగే ప్రాంతాలలో, ప్రధాన కూడలీలలో ఏదైన ప్రాపర్టీలకు నష్టం జరిగిన అలాంటి దృష్యాలను తొందరగా పట్టుకోవచ్చునన్నారు. ఈ సీసీ కెమెరాల వలన ఇలాంటి సంఘటనలు చేసేవారు భయంతో చేయకుండా ఉండిపోతారన్నారు. స్కూల్స్ / కాలేజీలలో జరిగే ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసేవారు చేయకుండా ఉండడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. కాలేజీ బయట వాహనలను ఇతరులు దొంగిలించిన లేదా డ్యామోజీ చేసిన, దాడులు జరిగిన ఈ సి.సి కెమెరాల సహాయంతో పసి కట్టవచ్చన్నారు. బ్యాంక్ లో, ఏటీఎం లోపల, బయట ప్రాంతాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో మెలు చేసిన వారు అవుతారన్నారు. దేవాలయాలలో, మసీ దులలో, చర్చి లలో గురుద్వారలలో తప్పకుండా సి.సి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అన్నారు. సినిమా థియోటర్లలో ప్రధానంగా లోపలి భాగంలో బాల్కనీ లో గేటు ఎంట్రన్స్ లలో , పార్కింగ్ స్థలం లో తప్పక సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళాల పై బంగారు ఆభరణాలు దొంగిలించకుండా సి.సి కెమోరాలు ఉపయోగపడుతాయని, దారి దోపిడీలు జరుగకుండా ఎంతో పర్యవేక్షిస్తాయి. మరియు వారి ఆచూకి లభ్యమౌతాయన్నారు. వాహానాలు నిలుపు స్థలాలలో ఎవరు ఎవరి వాహానాలను తీసుకెల్తున్నారో పసిగట్టవచ్చుని, రాత్రి / ఉదయం సమయంలో జరిగే దొంగతనాలను అరికట్ట వచ్చునన్నారు. అపార్టుమెంట్లు / హాస్పిటల్స్ లలో కూడా లోపల మరియు వాహానాల పార్కింగ్ స్థలాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమా ధాలను అరికట్ట వచ్చుని, ప్రమాధం జరిగిన సమయంలో ఎవరి తప్పో వారి పై చర్యలు తీసుకోవచ్చుని, ట్రాఫిక్ జామ్ ను కూడా నియంత్రించవచ్చున్నారు.క్రీడా మైదానాలలో జరిగే చిన్న చిన్న సంఘటలను అరి కట్టవచ్చుని, నేరాలు చేసిన వారిని అతి తక్కువ సమయంలో పట్టుకొనవచ్చున్నారు. “2017 నుండి 2025 వరకు కమ్యూనిటి కాంటాక్ట్ నేను సైతం క్రింద మొత్తం 8713 సి.సి టివిలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

## పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు..



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం):** 2024 -25 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,తో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. మహోన్నత సేవ పతకం (01) ఉత్తమ సేవ పతకం (05) సేవ పతకం (64) ఉత్కృష్ట పతకాలు (12) సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు

### ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో

## ఉద్యోగాలకై జాబ్ మేళా

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 14:(నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16న గురువారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో సేల్స్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 40 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 10 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళానిర్వహిస్తున్నట్లు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గద్దల రమేష్‌కు ఘనంగా సన్మానం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్14(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం అంబేద్కర్ సెంటర్ వజ్ర హోటల్ నందు నూతనంగా టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గద్దల రమేష్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏడవల్లి కృష్ణ, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ.. అనేక కార్యక్రమాలలో రమేష్ తన సత్త చాటుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ముందుకెళ్లారు రమేష్ రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,కొమరాజు విజయ్, ఓబిసి మండల అధ్యక్షులు సోమయ్య, రాము నాయక్, ఐ ఎన్ టి యు సి బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ సోమిశెట్టి భార్గవ్, కొత్తపల్లి సోమయ్య, గొడ్ల మోహన్రావు, దండోరా శ్రీను, కటుకూరి శేఖర్, జయరాజు, రవికుమార్, యాకన్న, సందీప్, సదా,ప్రవీణ్, ఇమాన్యుల్, లాల్ సింగ్, స్వాతి రెడ్డి, దమ్మపేట, అశ్వరావుపేట, అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి, కొత్తగూడెం పాల్వంచ, సుజాతనగరం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్‌ను సత్కరించిన మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్



**ఖమ్మం, అక్టోబర్ 14(నినాదం):** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి, రాజ్యాలేలిన యాదవ కులం నేడు ఎవరికి వారే యమునా తీరిగా ఉండటం వలన, ఐక్యత లోపించడం వలన యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోతున్నామని తెలిపారు. తెలంగాణలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి రాజకీయంగా ప్రాధాన్యత లేకుండా పోయిందని, ఇంకా అలాంటి అవకాశవాద రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు పార్టీలు వర్గాలకు అతీతంగా మన యాదవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, దానికి గాను ఈనెల 17 వ తారీఖున జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ కు హైదరాబాదులో దాదాపు రెండు లక్షల మంది పాల్గొంటున్నారని, అ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి భారీ ఎత్తున యాదవులు తరలిరావాలని కోరారు. ఎన్నికల అనంతరం ఎంతో చైతన్యము గల ఖమ్మం జిల్లాకు తప్పకుండా వస్తానని నవీన్ యాదవ్ చింతల రవీందర్ యాదవ్ తెలిపారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, రాజు యాదవ్, రవి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళా భద్రతపై అవగాహన



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో “మహిళల భద్రత, పిల్లలపై వేధింపులు, మానవ అక్రమ రవాణా వ్యతిరేకత పై మంగళవారం అవగాహన” కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా పోలీసుశాఖ క్రైమ్ కంట్రోల్ విభాగం ఏ.సి.పి. నాగేంద్రచారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, ఘోరాలను అరికట్టి, భయం లేని, భద్రతగల సమాజం ఏర్పడాలంటే విద్యార్థులు అందరూ పోలీసులుగా మారాలన్నారు. మనం నిర్లక్ష్యం వహిస్తే, సమాజంలో మరింత దారుణాలు జరుగుతాయని ఫలితంగా వివిధ ఘటనలో బాధితులుగా మిగిలిన వారు వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. చట్టాలు, ధర్మశాస్త్రాలు కూడా వ్యక్తుల ఆత్మరక్షణకే ప్రాధాన్యమిస్తున్నాయని, వాటి పట్ల అవగాన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, పీఆర్.ఓ. డాక్టర్ దండుస్వామి, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, డాక్టర్ రంజిత, సుభాషిణి దేవి, ప్రతిభ, లావణ్య, నిఖత్ పాతిమా, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్, నాగజ్యోతి, రజిత, దస్తప్ప,నరేష్ కుమార్, శమంత, అర్చన,కళాశాల సూపరిండెంట్ ఉదయభాస్కర్, ఏ.వో. రామ్ కిషన్ మరియు పోలీసుశాఖ సిబ్బంది నరేష్ కుమార్, శ్రీనివాస్, హరిత, రేఖారాణి, శ్రీకాంత్ తదితరులు విద్యార్థులు, ఎన్.సి.సి. కెడెట్స్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ పాల్గొన్నారు.

# 18న బీసీ హక్కుల కోసం బీసీ బంద్

**జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ పోతనకర్ లక్ష్మి నారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** బీసీ హక్కుల కోసం 18న బీసీ బంద్ నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ పోతనకర్ లక్ష్మి నారాయణ తెలిపారు. నిజామాబాదు నగరంలోని గీత భవన్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ పోతన కర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18వ తేదీన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని అన్ని బీసీ సంఘాలను, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలను కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయకపోతే, బీసీలను మోసం చేసినట్లే అవుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు బీసీ లను విభజించి, బలహీనపరచాలనే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నాయన్నారు. బీసీలు ఈసారి మోసపోరు.. హక్కుల కోసం ఆరాటం చేస్తున్న ప్రతి బీసీ ఒక సైనికుడిలా ముందుకు రావాలని అన్నారు. బీసీ లకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో సమాన హక్కులు లభించేవరకు మా పోరాటం ఆగదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ ల సంఖ్యను ఆధారంగా చేసుకొని రాజకీయ రిజర్వేషన్లు, ఉద్యోగ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసే రాజకీయాలను సహించమన్నారు. బీసీ జేఏసీ ఈసారి ప్రజలతో కలిసి ఒక పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడుతుందన్నారు. బంద్ విజయవంతం కావడానికి నిజామాబాదు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, ఆటో, క్యాబ్ యూనియన్లు, కార్మిక సంఘాలు తమ మద్దతు ప్రకటించాలని కోరారు. బీసీ బంద్ అనేది కేవలం ఒక నిరసన కాదు ు ఇది బీసీల గౌరవం, హక్కు, హోదా కోసం ప్రారంభమైన మహా ఉద్యమం” అని తెలిపారు. నిజామాబాదు జిల్లాలో బీసీ బంద్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బీసీ ఒక్కటైతే మన సత్తా ఏంటో చూపెట్టాలి జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతు నిలిచి బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజ్, వైస్ చైర్మెన్ బొబ్బిలి నర్సయ్య, కో కన్వీనర్ మాస్టర్ శంకర్, అంబదాస్ రావు,బూరుగలా వినోద్, ఎనుగుందుల మురళి,నవతే ప్రతాప్, అమందు విజయ్ కృష్ణ,చింతకాయల రాజు, కస్తూరి కృష్ణ, బొట్టు వెంకటేష్, ఇందల్వాయి కిషన్ బీసీ నాయకులు, కుల సంఘాల ప్రతనిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి

**కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేత**



**ఖమ్మం, అక్టోబర్ 14(నినాదం):** పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పీజీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి కి మంగళవారం వినత పత్రం అందజేయడం జరిగింది. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని గోకనపల్లి మస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800 కు ఐ యు డి ఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300 కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200 కు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యధావిదంగా కొనసాగిస్తున్నారు.గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు.ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు.గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం డివిజన్ కార్యదర్శి రాము అభి అజయ్ చందు వేణు రాజశేఖర్ సతీష్ తదితులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై అవగాహన




**ఖమ్మం, అక్టోబర్ 14(నినాదం):** పోషణ మాసం సందర్భంగా రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి తల్లులకు, పిల్లలకుహెల్త్ ఫుడ్ పై అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ వీరభద్రమ్మ, సూపర్వైజర్ సత్య షీలా, మెడికల్ ఆఫీసర్ మౌనిక, స్కూలుహె.మ్ నాగేంద్రమ్మ, పౌష్టికాహారం పై తల్లులకు అవగాహనను కల్పించారు.చేతుల పరిశుభ్రత మరియు జంక్ ఫుడ్ వినియోగించకుండా ఉండుట పిల్లలకు పౌష్టికాహారం ఇంటి వద్ద తయారు చేసి పెట్టవలసిందిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, ఏఎన్ఎం స్కూల్ టీచర్లు, జూబ్లీ పుర సెక్టార్ అంగన్వాడి టీచర్లందరూ పాల్గొన్నారు.

# ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ ఇప్పుడు విశాఖకు గూగుల్

### సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి

### ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు





**న్యూఢిల్లీ, అక్టోబర్14(నినాదం):** ఐటీ గ్లజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఢిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం.. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్ ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతుండటం సంతోషదాయకం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహిస్తాం అన్నారు. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజనరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుంటున్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్ని మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

# విశాఖలో గూగుల్ సెంటర్

### వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

### సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ, అక్టోబర్14(నినాదం):** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉం. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుం. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుం. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచుకునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉం. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫిన్‌టెక్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరివర్తనకు కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుం. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఢిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగిం. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# కాకినాడ సెజ్ నుంచి..

# రైతులకు భూముల అప్పగింత

### 2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజిస్ట్రేషన్

### డిప్యూటీ సీఎం పవన్ చొరవతో సాకారం



**అమరావతి, అక్టోబర్14(నినాదం):** కాకినాడ సెజ్ నుంచి రైతులకు భూముల అప్పగింత కొలిక్కి వచ్చింది. 2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. డిప్యూటీ సీఎం పవన్ చొరవతో సాకారం కావడం విశేషం. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి సెజ్ పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇచ్చేంద బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# కల్తీమద్యం కేసులో ఎవ్వరినీ వదలబోం

### కుట్రదారులు ఎక్కడ దాక్కున్నా పట్టుకుంటాం

### విజయవాడలో మద్యం దుకాణాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ, అక్టోబర్14(నినాదం):** కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని అన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలిపారు. విజయవాడలో మద్యం దుకాణాల్లో మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమలును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్‌కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# బాణసంచా విక్రయదారులు తస్మాత్ జాగ్రత్త..

### నిబంధనలు ఉల్లంఘిస్తే షాప్ సీజ్, లైసెన్స్ రద్దే..

### కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**విజయవాడ, అక్టోబర్14(నినాదం):** బాణసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు షాప్ సీజ్, లైసెన్స్ రద్దుకు వెనకాడబోమని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం నగరంలోని భవానీపురం ఐరన్ యార్డ్‌లోగల బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున కొనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచ విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడంతో పాటు అనుమతులు లేకుండా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాలు ఏర్పాటుకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో పోలీసు కమిషనర్, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే అనుమతికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో జింఖానా మైదానంలో బాణసంచా విక్రయాలు నిర్వహించిన సందర్భంలో భద్రతాపరమైన లోపాల వలన అగ్నిప్రమాదం సంభవించిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నినిరోధక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలు నిర్వహించి అమ్మకందారులకు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నాము. మైదానంలో 50కి మించి దుకాణాలకు అనుమతించబోమన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమతులు దిగుమతులు జరపాలని ఆదే సమయంలో అని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విక్రయదారులకు సూచించారు.

# గూగుల్ రాకతో పెరిగిన ఏపి ప్రతిష్ట

### చంద్రబాబు నాయకత్వ పటిమే ఇందుకు కారణం

### రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్



**కర్నూలు, అక్టోబర్14(నినాదం):** విశాఖపట్నానికి గూగుల్ ఏఐ హబ్ రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్ఠను మరింత పెంచుతుందని ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని అభివర్ణించారు. మంగళవారం కర్నూలు జిల్లాలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలని తీసుకువచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారని.. ఇవాళ విశాఖకు గూగుల్‌ని తీసుకువచ్చి ఆంధ్ర ప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చుతున్నారని ప్రశంసించారు. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్దీ చర్చలు జరిపి ఏపీకి పరిశ్రమలను తీసుకొస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల్లో ఏపీకి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు వచ్చాయని వెల్లడించారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందుతాయని తెలిపారు. సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం.. నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# పోలీసులను తప్పించుకోబోగా ప్రమాదం

**విజయవాడ, అక్టోబర్14(నినాదం):** పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. విజయవాడ వాంబేకాలనీలోని ఏ బ్లాక్‌లో ఘటన చోటు చేసుకుంది. గంజాయి కేసులో నిందితుడుగా ఉన్న దోమల సంగీతరావు వాంబేకాలనీ జీ ప్లస్ -3 అపార్ట్ మెంట్ ఏ బ్లాక్‌లో నివాసం ఉంటున్నాడు. గంజాయి కేసులో విచారణ చేసేందుకు నున్న గ్రామీణ పోలీసులు మధ్యాహ్నం సంగీతరావు ఇంటికి వచ్చారు. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో నిందితుడు భవనంపై నుంచి దూకేశాడు. తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నున్న గ్రామీణ పోలీసులే సంగీత రావుని భవనంపై నుంచి తోసేశారని బాధితుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. చేయని తప్పునకు అతన్ని వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# దేశంలో మొదటి ఏఐ సిటీగా మారనున్న విశాఖ

### విప్లవాత్మక మార్పులకు ఇదో శుభసూచిక

### విజినరీ లీడర్ చంద్రబాబు దూర్ధృష్టికి తార్కాణం

### ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, అక్టోబర్14(నినాదం):** దేశంలోని మొదటి ఏఐ సిటీగా విశాఖ మారబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. సిటీ ఆఫ్ డెస్టినీ నుంచి వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక అడుగు పడిందన్నారు.. ఈ ప్రాజెక్ట్ అందరకీ ఉపయోగపడుతుంది. యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, వ్యాపారవేత్తలు, మహిళలు, విద్యార్థుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఢిల్లీ వేదికగా ఏపీ ప్రభుత్వం.. గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఏపీ మంత్రి నారా లోకేష్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సహా పలువురు గూగుల్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఇక, విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌పై ఎక్స్‌లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఎఐ డేటా సెంటర్‌తో విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం ప్రధాన ప్రేరణగా పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. విశాఖలో ఎఐ డేటా సెంటర్ సాధన సీఎం చంద్రబాబు నాలుగు దశాబ్దాల విజనరీ లీడర్‌షిప్‌కు నిదర్శనంగా అభివర్ణించిన ఆయన.. ఎఐ టెక్నాలజీతో ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్న లక్ష్యం.. ప్రభుత్వం మాత్రమే కాదు, ఈ కొత్త ప్రగతి యుగానికి అందరం అవసరం అన్నారు. యువత కొత్త ఆవిష్కరణలు చేయాలి, విద్యావేత్తలు పరిశోధనలో ముందుండాలి.. పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలి, పరిశ్రమలు విస్తరణకు ముందుకు రావాలి. భవిష్యత్ భారత నిర్మాణంలో విశాఖ కీలక కేంద్రంగా అవతరించనుంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ చారిత్రాత్మక భాగస్వామ్యం అవుతుంది.. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్, దేశం డిజిటల్ రంగంలో కొత్త దిశగా అడుగుపెట్టనుంది అన్నారు పవన్ కల్యాణ్.. వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబోతున్న డేటా సెంటర్ ప్రాజెక్ట్ ఇది.. యువతకు ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్స్‌లో కొత్త అవకాశాలు వస్తాయి.. డిజిటల్ యుగంలో భారత స్థాయిని గ్లోబల్ లీడర్‌గా బలోపేతం చేసే ప్రాజెక్ట్ ఇది.. దీనిని సహకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారా లోకేష్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# ప్రధాని పర్యటనపై మంత్రి మండిపల్లి సమీక్ష

### ప్రత్యేక బస్సులు ఏర్పాటుకు ఆదేశాలు



**అమరావతి, అక్టోబర్14(నినాదం):** ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుపై మోదీని ఆయన అభినందించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న జీఎస్టీ నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. ఈ నెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆర్టీసీ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. ప్రధాని పర్యటన దృష్ట్యా 3,500 బస్సులు సిద్ధం చేయాలని నిర్ణయించారు. కర్నూలు జిల్లా నన్నూరులో నిర్వహించనున్న సభకోసం 3,070 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీశైలం పర్యటన కోసం అదనంగా 150 బస్సులు సిద్ధం చేయనున్నారు. పోలీసులు, భద్రతా సిబ్బంది రవాణా కోసం 80 బస్సులు కేటాయించారు.

# పర్వతారోహకుడు భరత్ రికార్డు

### మౌంట్ చో ఒయు పర్వతం అధిరోహణ

**అమరావతి, అక్టోబర్14(నినాదం):** కర్నూలుకు చెందిన 36 ఏళ్ల పర్వతారోహకుడు భరత్ తమ్మినేని అరుదైన ఘనత సాధించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 14 శిఖరాల్లో ఒకటైన చైనాలోని 8,188 మీ ఎత్తున్న మౌంట్ చో ఒయు పర్వతాన్ని అధిరోహించారు. కాగా ఇప్పటికే భరత్ 8 అత్యంత ఎత్తైన పర్వతాలను విజయవంతంగా అధిరోహించినట్లు సమాచారం. తాజాగా మౌంట్ చో ఒయు పర్వతాన్ని ఎక్కి.. ప్రపంచంలోని ఎత్తైన శిఖరాలలో తొమ్మిదింటిని అధిరోహించిన మొదటి భారతీయుడిగా నిలిచాడు. భరత్ తమ్మినేని మే 2017లో మౌంట్ ఎవరెస్ట్.. సెప్టెంబర్ 2018లో మౌంట్ మనస్లు, మే 2019లో మౌంట్ లోట్సే, మార్చి 2022లో అన్నపూర్ణ, ఏప్రిల్ 2022లో కాంచన్‌జంగా, మే 2023లో మకాలు, అక్టోబర్ 2024లో శిశాపాంగ్మా, ఏప్రిల్ 2025లో మౌంట్ ధౌలగిరి....తదితర 8,000 మీటర్లకు పైగా ఎత్తైన శిఖరాలను అధిరోహించినట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 6.55గంటలకు ట్రెక్కింగ్ ప్రారంభించి, 8.55గంటలకు పర్వత శిఖరాన్ని చేరుకున్నట్లు తెలిపారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 14 శిఖరాల్లో తొమ్మిదింటిని విజయవంతంగా అధిరోహించి..రికార్డు నెలకొల్పారు.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల మెయిన్ గేట్ దగ్గర, విజయవాడ-520008 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి బండారు పుష్పవతి ...రుణగ్రహీత, 2. శ్రీ బండారు చెన్న కేశవనాయుడు అర్ ...సహ-రుణగహీత, నివాసం: డి.నెం. 1-63, మారుట్ల గ్రా॥, కూడేరు మం॥, అనంతపూరఅన్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515711. రుణ ఖాతా నెం. APANP-ANPR-A000000082. | 13.01.2025 & రూ. 9,65,224/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 24-05-2025<br>08/10/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,23,439/- | రూ. 15,22,699/-<br>బయానా (ఇఎండి) రూ. 1,52,269/- | 11-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 21-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 22-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి అనంతపూర్ మరియు ఎస్ఆర్‌డి ఉరవకొండ, కుడేరు మం॥, మారుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని మారుట్ల గ్రా॥, అనంతపురం జిల్లా, అసెస్‌మెంట్ నెం. 113, సర్వే నెం. 250-2ఎ, డోర్ నెం. 1-63 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాలవాయి రమేష్ నాయుడు ఇల్లు, దక్షిణం: రాస్తా, పడమర: బెస్త జయప్ప ఇల్లు మరియు ఖాళీ స్థలం, ఉత్తరం: రాస్తా, స్థలం కొలతలు: తూర్పు-పడమర: 25.2 అడుగులు లేదా 7.56 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 88 అడుగులు లేదా 26.40 మీటర్లు, ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 25.2 అడుగులు లేదా 7.56 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 33 అడుగులులేదా 9.90 మీటర్లు, విస్తీర్ణం: 246.4 చ॥గ॥ల స్థలంలోని ఆర్‌సిసి భవనము. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANPANPRA82, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ బి. ఆనంద్ రావ్ తండ్రి బి. సుధాకర్ ...రుణగ్రహీత, శ్రీ బి. అన్నపూర్ణ భర్త బి. ఆనంద్ రావ్, అందరి నివాసం: ఇంటి నెం. 6 4 2 ఎ, సోమనాత్ నగర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-522601, పిన్ కోడ్: 515001 ....సహ-రుణగ్రహీత. రుణ ఖాతా నెం. AP/ANP/ANPR/A000000087. | 29.04.2024 & రూ. 10,19,090/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 03-08-2024<br>07/10/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 13,46,613/- | రూ. 16,21,200/-<br>బయానా (ఇఎండి) రూ. 1,62,120/- | 11-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 21-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 22-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి అనంతపురం మరియు ఎస్ఆర్‌డి అనంతపూర్, కొడిమి గ్రా॥ మరియు పంచాయతీ ఏరియా, అనంతపూర్ మం॥ మరియు జిల్లా, బాబు వివరం-సర్కారుఖుష్కి, సర్వే నెం. 140-4 పైకి, ఎ. 0.03, హెచ్.ఎస్. 0.012, ప్లాట్ నెం. 58, డోర్ నెం. 4-58, అసెస్‌మెంట్ నెం. 11, హెచ్‌ఎస్‌సి నెం. 712311500070 5గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 57, పడమర: ప్లాట్ నెం. 59, ఉత్తరం: ప్లాట్ నెం. 53, దక్షిణం: రోడ్డు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 33 అడుగులు లేదా 10.06 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 40 అడుగులు లేదా 12.20 మీటర్లు, విస్తీర్ణము: 146.66 చ॥గ॥లు, ఫ్లింత్ ఏరియా 368 చ॥అ॥లు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 240/2023, తేదీ: 07.01.2023, ఎస్ఆర్ఓ అనంతపురం. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HFLTDAPANPANPRA87, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. శ్రీ కాలెకుర్తి పద్మావతి భర్త కె. చంద్రన్న ...రుణగ్రహీత, 2. శ్రీ కాలెకుర్తి నరేష్ తండ్రి కె. చంద్రన్న, అందరి నివాసం: ఇంటి నెం. 4-26, ముద్దలాపురం, ఇప్పేరు, కూడేరు (మం॥), అనంతపూర్ జిల్లా-515711. రుణ ఖాతా నెం. AP/ANP/ANPR/A000000054. | 07.02.2025 & రూ. 7,48,995/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-06-2025<br>07/10/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,01,405/- | రూ. 15,81,139/-<br>బయానా (ఇఎండి) రూ. 1,58,113/- | 11-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 21-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 22-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, కూడేరు మం॥, ఇప్పేరు గ్రా॥ ఫీల్డ్స్‌లోని ఆర్‌డి అనంతపురం మరియు ఎస్ఆర్‌డి అనంతపురం రూరల్ వద్ద ఉన్న ఆస్తి. ఐటం నెం. 2: బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 158 పైకి, 159 పైకి, ఎ. 0.08, హెచ్.ఎస్. 0.032. సరిహద్దులు: తూర్పు: అదే సర్వే నంబరులోని లింగమ్మ మరియు సూర్యనారాయణల భూమి, దక్షిణం: వెంకటరాముడు యొక్క ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, పడమర: 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: చంద్రన్న, జుట్టు అంజినప్పల కుమారు ఇల్లు, కొలతలు: తూర్పు-పడమర: దక్షిణం వైపు 88 లింకులు లేదా 58.08 అడుగులు లేదా 10.21 మీటర్లు, తూర్పు-పడమర: ఉత్తరం వైపు 95 లింకులు లేదా 62.7 అడుగులు లేదా 19.12 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: తూర్పు వైపు 70 లింకులు లేదా 46.2 అడుగులు లేదా 14.09 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: పడమర వైపు 105 అడుగులు లేదా 69.3 అడుగులు లేదా 12.14 మీటర్లు. విస్తీర్ణము: 387.2 చ॥గ॥ల స్థలంలో సగం పూర్తైన ఆర్‌సిసి డాబా గృహము. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANPANPRA54, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. శ్రీ రేనాటి సత్యనారాయణ రెడ్డి తండ్రి కేశవ రెడ్డి ...రుణగ్రహీత, 2. శ్రీమతి రేనాటి అమరావతి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డోర్ నెం. 2-395, ముత్తాల, పాపంపల్లి, ఆత్మకూర్, అనంతపూర్ జిల్లా. రుణ ఖాతా నెం. AP-ANP-ANPR-A000000068. | 13.01.2025 & రూ. 10,00,279/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-06-2025<br>08/10/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,78,416/- | రూ. 16,73,280/-<br>బయానా (ఇఎండి) రూ. 1,67,328/- | 11-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 21-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 22-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపూర్ జిల్లా, ఆత్మకూర్ మం॥, ముట్లాల/గోరిదింద్ల గ్రా॥ ఫీల్డ్స్‌లోని ఎస్ఆర్‌డి అనంతపూర్ రూరల్ మరియు ఆర్‌డి అనంతపూర్ వద్ద ఉన్న ఆస్తి. బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 136, ఎ. 0.02.95 పైకి, హెచ్.ఎస్. 0.0.004, సరిహద్దులు: తూర్పు: రాస్తా, దక్షిణం: చిన్న గంపన్న భూమి, పడమర: ముత్యాలప్ప ఇల్లు, ఉత్తరం: రాస్తా. కొలతలు: తూర్పు-పడమర: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 32 అడుగులు లేదా 9.75 మీటర్లు, విస్తీర్ణము: 2.95 సెంట్లు లేదా 142.22 చ॥గ॥లు. ఇంటి పన్ను రశీదు ప్రకారం డి.నెం. 2-395, అసెస్‌మెంట్ నెం. 590. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANPANPRA68, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 5 | 1. శ్రీ శూలం ఈశ్వరయ్య తండ్రి ఎస్. శ్రీనివాసులు ...రుణగ్రహీత, 2. శ్రీమతి టి. కుసుమ తండ్రి టి. ఆదినారాయణ, ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 1/112-21, మావినమర్దన హల్లి, అనంతపూర్ జిల్లా, పిన్‌కోడ్: 515751. రుణ ఖాతా నెం. AP-ANP-ANPRA000000123. | 15.11.2024 & రూ. 10,00,826/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 07-03-2025<br>08/10/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 12,86,473/- | రూ. 17,01,900/-<br>బయానా (ఇఎండి) రూ. 1,70,190/- | 11-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 21-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 22-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపూర్ జిల్లా, ఆత్మకూర్ మం॥, పంచాయతీ ఏరియా మరియు ఆత్మకూరు గ్రా॥ ఫీల్డ్స్‌లోని ఎస్ఆర్‌డి అనంతపూర్ రూరల్ మరియు ఆర్‌డి అనంతపూర్ వద్ద ఉన్న ఆస్తి. బాబు స్వభావం-ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 627/2 పైకి, ఎ. 0.03.19, హెచ్.ఎస్. 0.013, ప్రతిపాదిత తనఖాదారుడు సమర్పించిన ఇంటి పన్ను రశీదు ప్రకారం డోర్ నెం. 11-57, అసెస్‌మెంట్ నెం. 1788 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శంకరయ్య టైల్ రూఫ్ ఇల్లు, పడమర: పరమేష్ ఇల్లు, ఉత్తరం: అస్త, దక్షిణం: ఊర్ల రమణ భూమి, కొలతలు: తూర్పు-పడమర: 31.5 అడుగులు లేదా 9.60 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 44 అడుగులు లేదా 13.41 మీటర్లు. విస్తీర్ణము: 3.19 సెంట్లు లేదా 154 చ॥గ॥లలలోని ఆర్.సి.సి. భవనము. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANPANPRA123, డి) IFSC Code: HDFC0004989. | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ వినోద్ చౌహాన్, మొబైల్: 9813887931. ఇమెయిల్: delhi@c1india.com. 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 21-నవంబర్-2025 లేదా అంతకు ముందు చెల్లించాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల దగ్గర, మెయిన్ గేట్, విజయవాడ-520008 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో 21-నవంబర్-2025న సా. 05.00 గం॥లోగా సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. 9. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండి ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 10. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 11. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ లిమిటెడ్, శ్రీ సి. నాగ నరసింహులు, 9885649400, నివాసం: డోర్ నెం. 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, విద్యుత్ భవన్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ పైన, కర్నూల్ టౌన్ మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003 మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. 13. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. 14. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 15. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 16. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 17. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 18. మొత్తం కొనుగోలు ధర/బిడ్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నుల/చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 19. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 20. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. 22. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 23. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి శ్రీ సి. నాగ నరసింహులు, మొబైల్ నెం. 9885649400ను సంప్రదించవలెను. 24. ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: కర్నూలు, తేది: 15.10.2025 — సం/- (అధీకృత అధికారి) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.



# మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం

ఎడిటోరియల్

సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఏపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్

రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

# చేతుల శుభ్రతతో ఆరోగ్య భాగ్యం

**(15 అక్టోబర్ "ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం" సందర్భంగా)**

మన ఆరోగ్యం మన చేతుల్లోనే. చేతులతో అన్నం కలుపుకొని తింటాం. నీటిని తాగుతాం. పిల్లలు వేళ్లను నోట్లో పెట్టుకుని ఆడతారు. అన్నం తినే మన చేతులు శుభ్రంగా లేని కారణంగా పలు అంటువ్యాధులు సంక్రమిస్తాయని తెలుసుకోవాలి. మనం తాగే నీరు, పీల్చే గాలి స్వచ్ఛంగా లేకపోవడంతో కూడా వ్యాధులు తెగ ముసురుకుంటాయి. దాదాపు 40 శాతం ప్రపంచ జనాభా చేతి శుభ్రత లేని కారణంగా అనేక నివారించదగిన వ్యాధులను కొని తెచ్చుకుంటున్నరని నివేదికలు పేర్కొంటున్నాయి. చేతులు అశుభ్రంగా ఉండడం వల్ల ప్రతి ముగ్గురిలో ఒకరికి డయేరియా, ఐదుగురిలో ఒక్కరికి శ్వాస సంబంధిత సమస్యలు వస్తున్నాయి. చేతి శుభ్రతతో 40 శాతం వరకు డయేరియా, 29 - 57 శాతం మందికి జీర్ణనాళ వ్యాధులు వస్తున్నాయి. చేతులు శుభ్రం చేసుకోవడంతో డయేరియా వ్యాధిగ్రస్తుల్లో 58 శాతం మందికి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అరికట్టబడుతున్నాయి. కరోనా అకాలంలో చేతుల శుభ్రత, సానిటైజర్ల వాడకం ప్రయోజనాలు అర్థం అయ్యాయి.

**చేతుల శుభ్రతతో ఆరోగ్య సౌభాగ్యం**

పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా లాంటి సమస్యలు రాజ్యమేలుతున్న భారతంలో చేతులు శుభ్రంగా లేని కారణంగా పలు రోగాలతో సంసారం ఈడుస్తున్నారు. చేతుల శుభ్రత ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 15 అక్టోబర్ రోజున "ప్రపంచ చేతి శుభ్రత దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే)" పాటించడం 2008 నుంచి ఆనవాయితీగా మారింది. 2025 గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ఇతివృత్తంగా "చేతి శుభ్రతే ప్రధానం : గ్లౌజుల వాడకం" అనబడే అంశాన్ని తీసుకోని ప్రచారం నిర్వహిస్తున్నారు. చేతుల శుభ్రత పట్ల విద్యాలయాలు, పౌర సమాజంలో పూర్తి అవగాహన కల్పించడం జరగాలి. చేతులు శుభ్రం చేసుకునే పద్ధతులు, వాడవలసిన సబ్బు, శుభ్రతలేమితో సోకే వ్యాధుల పట్ల అవగాహన పెంచాలి. బయట నుంచి ఇంటికి రాగానే చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. చేతుల శుభ్రతకు కనీసం 20 సెకన్లను కేటాయించాలి. వివిధ వస్తువులు, కరెన్సీని తాకే వారు చేతుల శుభ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలి. టాయిలెట్ వెళ్లినపుడు, చెత్తను ముట్టినపుడు, వంటకు ముందు, అల్పాహారం చేసే ముందు, తిన్న తర్వాత, జంతువులను ముట్టినపుడు, జంతు మలమూత్రాలను తాకినపుడు, ముక్కు చీదినపుడు తప్పక చేతులు శుభ్రం చేసుకోవాలి. హెపటైటిస్, డయేరియా, ఫుడ్ పాయిజనింగ్ రామచిలుక అపరిశుభ్ర చేతుల వల్ల కలుగుతాయి. మన జీవిత విధానంలో చేతుల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. శుభ్రమైన చేతులతో మాత్రమే ఆహారం తీసుకోవాలి. అవకాశం ఉన్నపుడు చెంచాలతో ఆహారం తీసుకోవాలి. చేతులకు ఇరువైపుల, వేళ్ల మధ్యలో, మణికట్టు వద్ద, అరచేయి, బొటనవేలు, గోర్ల భాగాల్లో సబ్బు (బార్ లేదా లిక్విడ్ సోప్) నురగలో ట్యాప్ వాటర్‌లో శు



భ్రం చేసుకోవాలి. పాత్రల్లో నిలువ ఉన్న నీటికి బదులు ట్యాప్ వాటర్‌తో చేతులు శుభ్రం చేసుకోవాలి. చేతులు కడిగిన వెంటనే శుభ్రమైన టవల్ లేదా టిష్యూ పేపర్‌తో తుడుచుకోవాలి. టవల్ శుభ్రంగా లేని యెడల చేతులు శుభ్రం చేసుకున్నా ప్రయోజం ఉండదని గమనించాలి. నిత్యం చేతులు శుభ్రం చేసుకుంటూ ఆరోగ్య సౌభాగ్యాన్ని పొందుదాం.

**- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అబ్దుల్ కలామ్

## అక్టోబర్ 15... మిస్సైల్ మ్యాన్ జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దీన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబులబ్బుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్సిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఎరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ (ఐ=ఐూ)లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా (×ూ=ూ) పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలిసి అనేక కృత్రిమ ఉ



పగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ూూఎ-×××)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళీ తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-×× అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది.

గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న" "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. 84 సంవత్సరాల వయసులో జూలై 27, 2015 సోమవారం సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**9540595494**

# భారత ఆర్థిక పునాది... గ్రామీణ మహిళల కృషి

## సహనానికి ప్రతీక... సాధికారతకు చిహ్నం-గ్రామీణ మహిళ

**అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం - అక్టోబర్ 15**

ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రపంచ ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటి రంగాలలో గ్రామీణ మహిళలు పోషిస్తున్న కీలకమైన పాత్రను గుర్తించి వారికి గౌరవం తెలపడం. గ్రామీణ మహిళలు ప్రపంచ సమాజం నిర్మాణానికి కనిపించని స్థంభాలు. వారి కష్టపడి చేసిన శ్రమ, సహన శక్తి, అంకితభావం వల్లే అనేక కుటుంబాలు, సమాజాలు, దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నాయి.

ఈ దినోత్సవ ఆలోచన 1995లో బీజింగ్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి నాల్గవ మహిళా సమ్మేళనంలో పుట్టింది. అక్కడ గ్రామీణ మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని, వారిపై సామాజిక-ఆర్థిక వివక్ష కొనసాగుతోందని గమనించిన పౌర సమాజ సంస్థలు "గ్రామీణ మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. ఆ ఆలోచనను ఐక్యరాజ్య సమితి సమర్థించి, 2007 డిసెంబర్ 18న తీర్మానం 62/136 ద్వారా అక్టోబర్ 15ను అధికారికంగా "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం"గా ప్రకటించింది. 2008 నుండి ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపు కుంటున్నారు.

ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతం గ్రామీణ మహిళలే. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న శ్రామిక శక్తిలో సుమారు 40 శాతం మహిళలే ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళల వాటా సుమారు 43 శాతం. వారు విత్తనం వేసే దశ నుంచి పంటను మార్కెట్‌కు చేరవేసే వరకు ప్రతి దశలోనూ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు.

భారతదేశ పరిస్థితిని పరిశీలిస్తే, గ్రామీణ మహిళల జీవన గాధ అనేది శ్రమ, సహనము, అంకిత భావము యొక్క ప్రతిరూపం. దేశ జనాభాలో సగానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు, వారిలో సుమారు 80 శాతం మహిళలు వ్యవసాయం, పశుపోషణ, గృహ పరిశ్రమలు, కూలి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. భారత వ్యవసాయ రంగంలో మహిళల ప్రత్యక్ష శ్రామిక భాగస్వామ్యం 65 నుంచి 70 శాతం వరకు ఉంటుందని అంచనా. అయినప్పటికీ భూమి యాజమాన్యం విషయంలో మహిళల హక్కులు చాలా తక్కువ. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాల్లో భూమి యాజమాన్యం ఉన్న మహిళల శాతం కేవలం 13 శాతం మాత్రమే. అంటే, భూమిపై శ్రమించే మహిళకు యాజమాన్య హక్కు లేకపోవడం, ఆమె సామాజిక-ఆర్థిక స్థితిని బలహీన పరుస్తోంది.

1990ల చివర్లో ప్రారంభమైన స్వయం సహాయక బృందాల ఉద్యమం గ్రామీణ మహిళల జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభమైన DWCRA (Development of Women and Children in Rural Areas) పథకం ఆధారంగా ఏర్పడిన ఈ బృందాలు దేశ వ్యాప్తంగా మహిళల సాధికారతకు దారి తీశాయి. ప్రస్తుతం నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ (NRLM - 2024) గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా 80 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. వీటిలో 1.2 కోట్లకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందాల ద్వారా 14 కోట్లకు పైగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతి బృందం సగటున రూ.1.5 లక్షల వరకు లావాదేవీలు నిర్వహిస్తోంది. ఈ బృందాల ద్వారా మహిళల్లో పొదుపు, ఆర్థిక అవగాహన, చిన్న వ్యాపార నిర్వహణా నైపుణ్యాలు, సమూహ శక్తి పెంపొందాయి. ఈ స్వయం సహాయక బృందాలు గ్రామీణ మహిళల జీవితానికి కొత్త దిశను చూపిన సామాజిక ఆర్థిక విప్లవం అని చెప్పవచ్చు.అయినప్పటికీ గ్రామీణ మహిళల ఎదుగుదల ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. భూమి యాజమాన్యం లోపం, తక్కువ వేతనాలు, విద్యా-ఆరోగ్య సదుపాయాల కొరత, సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా ఉండడం, సామాజిక బంధనాలు, కుటుంబ ఆర్థిక నియంత్రణ వ్యవస్థల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలు వారి పురోగతికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. కుటుంబంలోనూ సమాజంలోనూ నిర్ణయాధికార వ్యవస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అత్యవసరమైంది.

వాతావరణ మార్పులు కూడా గ్రామీణ మహిళల జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వర్షాభావం, భూసార క్షీణత, నీటి కొరత, వనరుల తగ్గుదల వంటి పరిస్థితుల్లో కూడా వారు కుటుంబ స్థిరత్వాన్ని కాపాడుతూ వ్యవసాయం, పశుపోషణ, నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు సహజ వనరుల సంరక్షకులు, పర్యావరణ రక్షకులు, జీవన ధార యొక్క కాపాడు వారిగా నిలుస్తున్నారు.

ప్రతి సంవత్సరం యునైటెడ్ నేషన్స్, FAO, IFAD, UN Women వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ దినోత్సవాన్ని ఒక నిర్దిష్ట అంశంతో నిర్వహిస్తాయి. 2025 సంవత్సరానికి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన థీమ్..."సుస్థిర భవిష్యత్తు కోసం గ్రామీణ మహిళల శక్తి". ఈ అంశం ద్వారా మహిళల పర్యావరణ అవగాహన, సుస్థిర వ్యవసాయ విధానాలు, నీటి వనరుల సంరక్షణ, వాతావరణ మార్పులకు ప్రతిఘటన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

FAO నివేదిక ప్రకారం మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తే ప్రపంచ ఆహార లోపం 17 శాతం వరకు తగ్గవచ్చుని అంచనా. ఇది మహిళల సాధికారత ఎంతమాత్రం ఆర్థికమే కాకుండా ప్రపంచ ఆహార భద్రతకు కూడా దోహద పడుతుందో స్పష్టంగా తెలియ జేస్తుంది. గ్రామీణ మహిళల శక్తివంతీకరణ అంటే కేవలం లింగ సమానత్వం కోసం చేసే పోరాటం కాదుబీ అది ప్రపంచ పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లే సార్వత్రిక ఉద్యమం.

గ్రామీణ మహిళ ఒక నిశ్శబ్ద విప్లవ కారిణి. ఆమె చేతుల్లోనే కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి, దేశ సమృద్ధి నిక్షిప్తమై ఉంది. ఆమె శ్రమతో పంట పండుతుంది, ఆమె సహనంతో కుటుంబం నిలుస్తుంది, ఆమె జ్ఞానంతో సమాజం ముందుకు సాగుతుంది. "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం" మనకు గుర్తు చేస్తుంది ఎ ఆమెను గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం, ఆమెను శక్తివంతం చేయడం అంటే ప్రపంచాన్ని సుస్థిరంగా మార్చడం.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**

## బాదంపప్పును ఎలా తింటే
# మేలు చేస్తుంది..?



ఆరోగ్యంగా ఉండడం కోసం పౌష్టికాహారాలను తినాలన్న విషయం అందరికీ తెలిసిందే. పౌష్టికాహారాలను తింటే శరీరానికి కావల్సిన అన్ని పోషకాలు లభిస్తాయి. దీంతో అనేక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అయితే పౌష్టికాహారాల విషయానికి వస్తే వాటిల్లో బాదంపప్పు ముందు వరుసలో నిలుస్తుందని చెప్పవచ్చు. దీన్ని రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. అయితే బాదంపప్పును పొట్టు తీసి తినాలని కొందరు అంటారు. పొట్టుతోనే తినాలని మరికొందరు సూచిస్తారు. మరి ఇందులో నిజం ఎంత ఉంది..? అసలు బాదంపప్పును పొట్టుతో తినాలా, పొట్టు తీసి తినాలా..? నీటిలో నానబెట్టి తింటే ఏం జరుగుతుంది..? వంటి విషయాలకు గాను నిపుణులు సమాధానాలు చెబుతున్నారు. ఇక ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పొట్టు తీసి తింటే..**
బాదంపప్పు పొట్టులో టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా అడ్డుకుంటాయి. కనుక బాదంపప్పును పొట్టు తీసి తినాల్సి ఉంటుంది. అలాగే బాదంపప్పు పొట్టులో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఐరన్, జింక్, క్యాల్షియం, మెగ్నిషియం వంటి మినరల్స్‌కు అతుక్కుంటుంది. మనం తిన్న ఆహారంలో ఈ పోషకాలు ఉంటే వాటిని శరీరానికి అందకుండా అడ్డుకుంటుంది. కనుక ఈ కారణం వల్ల కూడా బాదంపప్పును పొట్టు తీసేసి తినాల్సి ఉంటుంది. అలాగే బాదంపప్పు పొట్టులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొందరికి సరిగ్గా జీర్ణం కాదు. జీర్ణ సమస్యలను సృష్టిస్తుంది. గ్యాస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక బాదంపప్పును పొట్టు తీసి తింటే మంచిది. ఆయుర్వేద కూడా బాదంపప్పును పొట్టు తీసే తినాలని చెబుతోంది. బాదంపప్పును నీటిలో నానబెట్టి పొట్టు తీసి తింటే ఇంకా మంచిదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**పొట్టుతో తింటే..**
అయితే బాదంపప్పు పొట్టులోనూ అనేక పోషకాలు ఉంటాయి. ఈ పొట్టులో ఫైబర్‌తోపాటు పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. పొట్టు తీసేసి తింటే ఈ పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. కనుక బాదంపప్పును పొట్టుతో తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. బాదంపప్పు పొట్టు వల్ల మనకు ఎలాంటి హాని కలగదు. కానీ అజీర్తి ఉన్నవారు, పోషకాహార లోపం సమస్యలు ఉన్నవారు మాత్రం బాదంపప్పును నీటిలో నానబెట్టి పొట్టు తీసి తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దీని వల్ల సులభంగా జీర్ణం అవడంతోపాటు కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇలా బాదంపప్పును ఎవరి సౌకర్యానికి తగినట్లు వారు తినవచ్చు. ఇక బాదంపప్పును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**బాదంపప్పుతో కలిగే లాభాలు..**
నానబెట్టి పొట్టు తీసిన బాదంపప్పును తింటే తేలిగ్గా జీర్ణమవుతుంది. మన శరీరానికి కావల్సిన ఆరోగ్యకరమైన కొవ్వులు సులభంగా లభిస్తాయి. బాదంపప్పును తినడం వల్ల విటమిన్ ఇ, రైబోఫ్లేవిన్, ఎల్-కార్నైటెన్ అనే పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. మెదడు యాక్టివ్‌గా మారేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, మెగ్నిషియం, పొటాషియం మన శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పప్పును తింటుంటే బరువు తగ్గుతారు. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇలా బాదంపప్పుతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## మొలకలను తినే విషయంలో
# ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!

మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అనేక బలవర్ధకమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మొలకలు కూడా ఒకటి. పెసలు, పల్లీలు, శనగలు తదితర గింజలను నీటిలో నానబెట్టి వాటితో మొలకలను తయారు చేస్తారు. మొలకలు చాలా బలవర్ధకమైన ఆహారంగా చెప్పవచ్చు. కానీ చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఆసక్తిని చూపించరు. మొలకలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మొలకలను చాలా మంది సాధారణంగా బయట కొంటుంటారు. కానీ కాస్త శ్రమిస్తే వీటిని ఇంట్లోనే మనం ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. మొలకలను తయారు చేసేందుకు పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. అన్ని రకాల గింజలను కొంత మోతాదులో తీసుకుని అన్నింటినీ కలిపి చాలా సులభంగా మొలకలను తయారు చేయవచ్చు.



**మొలకల తయారీ ఇలా..**
ఆయా గింజలను తీసుకుని శుభ్రంగా కడిగి వాటిని ముందుగా 8 నుంచి 10 గంటల పాటు నీటిలో నానబెట్టాల్సి ఉంటుంది. తరువాత వాటిని నీటి నుంచి తీసి శుభ్రమైన వస్త్రంలో ఉంచి చుట్టాలి. అనంతరం వాటిని ఒక పాత్రలో ఉంచి మీద మూత పెట్టాలి. 24 నుంచి 48 గంటల పాటు వేచి చూస్తే ఆ గింజలకు మొలకలు వస్తాయి. తరువాత వాటిని తీసి మళ్లీ కాస్త కడిగి అనంతరం వాటిని తినవచ్చు. ఇలా ఇంట్లోనే సులభంగా మొలకలను తయారు చేసుకోవచ్చు. అయితే మనం ఎంచుకునే గింజలను బట్టి అవి మొలకలుగా మారేందుకు సమయం పడుతుంది. పల్లీలు, పెసలు, శనగలు దాదాపుగా ఒకే సమయంలో మొలకలుగా మారుతాయి. కనుక వీటిని అన్నింటినీ ఒకేసారి నానబెట్టి ఒకేసారి మొలకలుగా మార్చేందుకు వస్త్రంలో చుట్టి ఉంచవచ్చు. కానీ ఇతర గింజలకు మాత్రం ఇంకాస్త ఎక్కువ సమయం పడుతుంది. కనుక అలాంటి గింజలను విడిగా నానబెట్టి మొలకలుగా మార్చాల్సి ఉంటుంది.

**మొలకలను తినే విషయంలో..**
మొలకలను నేరుగా తినేందుకు కొందరు ఇష్టపడరు. అలాంటి వారు మొలకలను పెనంపై కాస్త వేయించి ఉప్పు, కారం లేదా మిరియాల పొడి వంటివి చల్లి తినవచ్చు. లేదా సలాడ్ రూపంలో మొలకలను తయారు చేసి తినవచ్చు. అయితే మొలకలను ఎట్టి పరిస్థితిలోనూ శుభ్రంగా కడిగిన తరువాతే తినాల్సి ఉంటుంది. సాధారణంగా మొలకలు బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి. కనుక అలాగే తింటే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ బారిన పడే అవకాశాలు ఉంటాయి. కనుక మొలకలను బాగా కడిగాకే తినాల్సి ఉంటుంది. మొలకలపై మిరియాల పొడి, నిమ్మరసం, నల్ల ఉప్పు వంటివి చల్లి తింటే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఇంకా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మొలకల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఇవి జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. అందువల్ల వీటిని కేవలం ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలోనే తినాల్సి ఉంటుంది. రాత్రి పూట తినకూడదు. సాయంత్రం వ్యాయామం చేసేవారు వ్యాయామం చేశాక వీటిని తినవచ్చు.

**లాభాలు ఇవే..**
మొలకలను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. భిన్న రకాల గింజలతో మొలకలను తయారు చేసి తింటే ఒకేసారి పెద్ద ఎత్తున పోషకాలను పొందవచ్చు. మొలకలను తింటే ప్రోటీన్లు పెద్ద ఎత్తున లభిస్తాయి. అలాగే ఫోలేట్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, విటమిన్లు సి, కె అధికంగా లభిస్తాయి. మొలకల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు ఉన్నవారు రోజూ మొలకలను తింటుంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మొలకల్లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గించడంతోపాటు అధిక బరువు తగ్గేలా చేస్తుంది. ఇలా మొలకలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



## విటమిన్ ఎ లోపం ఉంటే
# కనిపించే లక్షణాలు ఇవే..

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక పోషకాలు మనకు అవసరం అవుతాయి. వాటిల్లో విటమిన్ ఎ కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక జీవక్రియలను నిర్వహిస్తుంది. అలాగే కంటి చూపును మెరుగు పరిచి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మానవ ప్రత్యుత్పత్తి వ్యవస్థ పనితీరుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే సాధారణంగా విటమిన్ ఎ లోపం వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. గతంలో విటమిన్ ఎ లోపం అధికంగా వచ్చేది. కానీ అవగాహన పెరగడంతో ప్రజలు పౌష్టికాహారం తీసుకుంటున్నారు. విటమిన్ ఎ లోపం రాకుండా జాగ్రత్త వహిస్తున్నారు. కానీ కొందరిలో ఈ లోపం పలు అనుకోని కారణాల వల్ల ఏర్పడుతోంది. విటమిన్ ఎ లోపం ముఖ్యంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల్లో అధికంగా వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. సిస్టిక్ ఫైబ్రోసిస్, క్రానిక్ డయేరియా వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా విటమిన్ ఎ లోపం సంభవిస్తుంది.

**విటమిన్ ఎ లోపం ఉంటే కనిపించే లక్షణాలు..**
విటమిన్ ఎ లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. విటమిన్ ఎ లోపం వల్ల చర్మ కణాలు కొత్తగా ఏర్పడడం తగ్గుతుంది. దీంతో చర్మ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా చర్మం ఎల్లప్పుడూ పొడిగా మారి నిర్జీవంగా కనిపిస్తుంది. అలాగే ఎగ్జిమా, దురద, గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు కూడా తరచూ వస్తుంటాయి. విటమిన్ ఎ లోపం ఉన్నవారిలో కంటి సమస్యలు తరచూ వస్తుంటాయి. ముఖ్యంగా కళ్లలో నీరు తగ్గిపోతుంది. దీంతో కళ్లు పొడిగా మారి దురదలు పెడతాయి. దీర్ఘకాలంలో ఇది అంధత్వానికి దారి తీసే ప్రమాదం కూడా ఉంటుంది. విటమిన్ ఎ లోపం మరీ అధికంగా ఉంటే రేచీకటి సమస్య వస్తుంది. రాత్రి పూట చూపు మందగిస్తుంది. విటమిన్ ఎ లోపించిందని చెప్పేందుకు దీన్ని ప్రధాన కారణంగా భావించవచ్చు. అలాగే విటమిన్ ఎ లోపం ఉన్న స్త్రీ, పురుషుల్లో సంతానం కలగరు. ప్రత్యుత్పత్తి అవయవాల పనితీరు సరిగ్గా ఉండదు. కనుక సంతాన లోపం సమస్య ఉంటుంది. పిల్లల్లో ఎదుగుదల లోపం ఉండడం, తరచూ గొంతు లేదా ఛాతి ఇన్‌ఫెక్షన్లు వస్తుండడం, గాయాలు ఆలస్యంగా మానడం, మొటిమలు తరచూ అధికంగా వస్తుండడం వంటివి కూడా విటమిన్ ఎ లోపం ఉందని తెలియజేసే లక్షణాలుగా అర్థం చేసుకోవాలి.

**ఎవరికి ఎంత అవసరం..?**
విటమిన్ ఎ వయస్సును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో అవసరం అవుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 400 మైక్రోగ్రాముల విటమిన్ ఎ అవసరం. 7 నుంచి 12 నెలలు ఉన్నవారికి 500 మైక్రోగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల వారికి 300 మైక్రోగ్రాములు, 4 నుంచి 8 ఏళ్ల వారికి 400 మైక్రోగ్రాములు, 9 నుంచి 13 ఏళ్ల వారికి 600 మైక్రోగ్రాములు, 14 నుంచి 18 ఏళ్ల వారికి (బాలురు అయితే) 900 మైక్రోగ్రాములు, 14 నుంచి 18 ఏళ్ల వారికి (బాలికలు అయితే) 700 మైక్రోగ్రాములు, పురుషులకు 900 మైక్రోగ్రాములు, స్త్రీలకు 700 మైక్రోగ్రాములు, గర్భిణీలకు 770 మైక్రోగ్రాములు, పాలిచ్చే తల్లులకు రోజుకు 1300 మైక్రోగ్రాముల విటమిన్ ఎ అవసరం అవుతుంది. విటమిన్ ఎ మనకు పలు ఆహారాల్లో లభిస్తుంది.



**విటమిన్ ఎ ఉండే ఆహారాలు..**
పాలకూర, బ్రొకొలి, గ్రేప్ ఫ్రూట్, మిరపకాయలు, చీజ్, యాప్రికాట్స్, పిస్తాపప్పు, యాపిల్స్, క్యారెట్లు, కోడిగుడ్లు, అవకాడో, బొప్పాయి, చిలగడదుంపలు, చేపలు తదితర ఆహారాల్లో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. విటమిన్ ఎ ఉండే ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే విటమిన్ ఎ లోపం ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను కూడా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. విటమిన్ ఎ ట్యాబ్లెట్లను కేవలం డాక్టర్లు సూచించిన కాల పరిమితి వరకు మాత్రమే వాడాలి. వీటిని అధికంగా వాడితే దుష్పరిణామాలు ఎదురవుతాయి. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకుంటుంటే విటమిన్ ఎ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు రాకుండా ఉంటాయి.

## పోస్టాఫీస్
# బంపర్ ఆఫర్..

**ఇంటికే రైల్వే టికెట్.. ఇలా చేస్తే చాలు..**




ఇకపై మీరు రైల్వే స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఉత్తరాలు, చిన్న పొదుపు పథకాలతో ప్రజలకు దగ్గరైన పోస్టాఫీసు ఇప్పుడు మరో అద్భుతమైన సేవను తెచ్చింది. రైల్వే కౌంటర్లు లేని ఊళ్లలో కూడా పోస్టాఫీసుల్లోనే అన్ని రకాల రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. అంతేకాదు పోస్టాఫీసు ఇంటికే టికెట్‌ను డెలివరీ కూడా చేస్తుంది. పోస్టాఫీసు అంటే ఉత్తరాలు వేయడం, చిన్న మొత్తంలో డబ్బులు దాచుకోవడం మాత్రమే కాదు. ఇప్పుడు అది ప్రజలకు మరింత దగ్గరవుతోంది. ఇప్పటికే మంచి పథకాలతో పోస్టాఫీస్ ప్రజలకు ఆర్థికంగా సపోర్ట్‌గా నిలుస్తుంది. రిస్క్ తక్కువ ఉండడంతో చాలా మంది పోస్టాఫీస్ పథకాల్లో చేరుతున్నారు. ఇప్పుడు మరో ముఖ్యమైన సేవకు శ్రీకారం చుట్టుంది. ఇకపై ఎంపిక చేసిన పోస్టాఫీసులలో రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. రైల్వే స్టేషన్లు లేదా కౌంటర్లు లేని మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం, రైల్వే మంత్రిత్వ శాఖతో కలిసి రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను పోస్టాఫీసుల్లో బుక్ చేసుకునే సేవను ప్రారంభించింది. ఈ సదుపాయం ద్వారా అన్ని తరగతుల రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.

**గ్రామీణ ప్రాంతాలకు ప్రయోజనం:** రైల్ హెడ్ లేదా రైల్వే కౌంటర్లు లేని ప్రాంతాలపై దృష్టి సారించి ఈ సేవ ప్రారంభించింది. ప్రస్తుతం దేశం అంతటా 333 పోస్టాఫీసులలో రైల్వే టిక్కెట్ బుకింగ్ సేవ అందుబాటులో ఉంది. ఇందులో ఎక్కువ భాగం గ్రామీణ, పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. తద్వారా రైల్వే ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తున్నాయి. ఇప్పుడు రైల్వే టికెటింగ్ సేవను జోడించడం ద్వారా తమ సేవలను మరింత విస్తరించింది. పోస్టాఫీసు ఇంటి వద్దకే రైల్వే టిక్కెట్లను డెలివరీ చేసే సేవను కూడా అందిస్తుంది.

**పోస్టాఫీసులలో టిక్కెట్లను బుక్ చేసుకోవడం ఎలా?**
రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకోవాలనుకునే ప్రయాణీకులు ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్ ఉన్న పోస్టాఫీసుకు వెళ్లాలి.

**కౌంటర్ ఉన్న పోస్టాఫీసు:** సాధారణంగా ఇవి రైల్వే స్టేషన్ లేదా కౌంటర్లు లేని ప్రాంతాలలో ఉంటాయి. ఇండియా పోస్ట్ వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు.

**ప్రయాణ వివరాలు:** కౌంటర్ వద్ద ఉన్న సిబ్బందికి మీ ప్రయాణ సమాచారాన్ని తెలియజేయండి.

**పేమెంట్:** అక్కడ ఇచ్చిన రిజర్వేషన్ ఫాం నింపి, టికెట్ డబ్బు కట్టాలి. అంతే మీ టికెట్ బుక్ అవుతుంది.

**రైల్వేలో కొత్త రిజర్వేషన్ నిబంధన**
ఆధార్ ఉన్నవాళ్లకే మొదటి 15 నిమిషాలు బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. వెబ్‌సైట్ లేదా యాప్‌లో జనరల్ టిక్కెట్లు బుక్ చేసుకునే సమయంలో, మొదటి 15 నిమిషాలు కేవలం ఆధార్ కార్డుతో వెరిఫై అయినవాళ్లు మాత్రమే టిక్కెట్లు బుక్ చేసుకోగలరు. నిజంగా ప్రయాణం చేయాలనుకునేవాళ్లకు ముందుగా టిక్కెట్లు దొరికేలా చూడటం.

# ఎల్ఐసీ దీపావళి ధమాకా..

**సామాన్యుల కోసం 2 సూపర్ స్కీమ్స్..**

**ఎప్పటి నుంచి స్టార్ట్ అంటే..?**

దేశంలో అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ దీపావళి ముందు సామాన్యులకు గుడ్ న్యూస్ తెలిపింది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం రెండు కొత్త పథకాలు తెచ్చింది. ఈ పాలసీలకు స్టాక్ మార్కెట్‌తో సంబంధం లేదు, కాబట్టి డబ్బు సేఫ్. ఈ కొత్త పథకాల ప్రకటనతో ఎల్ఐసీ షేర్ ధర పెరిగింది. ఈ కొత్త పథకాలు అక్టోబర్ 15 నుంచే అమలులోకి వస్తాయి. దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీపావళి పండుగ సందర్భంగా సామాన్యుల కోసం రెండు కొత్త బీమా పథకాలను ప్రకటించింది. ఈ రెండు పథకాలు పూర్తిగా రిస్క్ లేనివి. స్టాక్ మార్కెట్‌తో లేదా బోనస్‌లతో ఎటువంటి సంబంధం లేకుండా అందుబాటులోకి వచ్చాయి. ఎల్ఐసీ అక్టోబర్ 14న చేసిన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ రెండు కొత్త పథకాలు అక్టోబర్ 15 నుండి ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ పథకాలు వేర్వేరు వ్యక్తిగత అవసరాలను తీర్చే విధంగా ఉన్నాయి.




**ఎల్ఐసీ జన్ సురక్ష**
ఈ పథకం ముఖ్యంగా తక్కువ ఆదాయ వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని రూపొందించబడింది. ఇది నాన్-పార్టిసిపేటింగ్, నాన్-లింక్డ్ బీమా పథకం. అంటే దీని రాబడి స్టాక్ మార్కెట్‌తో లేదా కంపెనీ బోనస్‌లతో ముడిపడి ఉండదు. దీన్ని ఒక సూక్ష్మ బీమా పథకంగా ప్రారంభించారు. ఆర్థికంగా బలహీన వర్గాలు కూడా సులభంగా బీమా రక్షణ పొందేలా తక్కువ ప్రీమియంలకు, అనుకూలమైన చెల్లింపు ఎంపికలతో ఇది అందుబాటులో ఉంటుంది.

**ఎల్ఐసీ బీమా లక్ష్మి**
బీమా లక్ష్మి అనేది ప్రారంభించిన మరో కొత్త జీవిత బీమా, పొదుపు పథకం. ఈ ప్లాన్ కూడా మార్కెట్ రిస్క్ లేకుండానే జీవిత బీమా రక్షణతో పాటు, మెచ్యూరిటీ సమయంలో మంచి మొత్తంలో పొదుపు డబ్బును అందిస్తుంది.

**కొత్త పథకాల ప్రకటనతో ఎల్ఐసీ షేర్ల జోరు..**
రెండు కొత్త పథకాల ప్రకటనతో భారత స్టాక్ మార్కెట్‌లోని బలహీనమైన ట్రెండ్‌ను ధిక్కరిస్తూ షేర్లు పెరిగాయి. షేర్ ధర రూ.904.15 గరిష్ఠ స్థాయికి చేరుకుంది. మొత్తం ఏడాది పనితీరులో ఎల్ఐసీ షేర్ ధర కాస్త నిరాశపరిచినప్పటికీ గత ఆరు నెలల్లో స్టాక్ ఏకంగా 17శాతం పెరుగుదలను నమోదు చేసింది. సామాన్య ప్రజలకు భద్రత, పొదుపును అందించే ఈ రెండు కొత్త పథకాలతో తన మార్కెట్‌ను

# ప్రయాణికులకు బిగ్ అలర్ట్..

**పండుగ వేళ.. రైళ్లలో వాటిని తీసుకెళ్తే రూ.1000 జరిమానా**

దీపావళి పండుగ నేపథ్యంలో రైల్వే ప్రయాణాలు సాగించే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే కీలక సూచనలు జారీ చేసింది. ట్రైన్‌లలో ప్రయాణించేప్పుడు ప్రయాణీకులు భద్రతకు, రైల్వే ఆస్తులకు నష్టం వాటించే మండే స్వభావం గల వస్తువులు ,పేలుడు పదార్థాలను తీసుకెళ్లొద్దని హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత వస్తువును ట్రైన్‌లో తీసుకెళ్తే రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 164, 165 ప్రకారం రూ.1000 వరకు జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధిస్తారని అధికారులు తెలిపారు. దీపావళి పండుగ నేపథ్యంలో రైల్వే ప్రయాణాలు సాగించే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే కీలక సూచనలు జారీ చేసింది. ట్రైన్‌లలో ప్రయాణించేప్పుడు ప్రయాణీకులు భద్రతకు, రైల్వే ఆస్తులకు నష్టం వాటించే మండే స్వభావం గల వస్తువులు ,పేలుడు పదార్థాలను తీసుకెళ్లొద్దని హెచ్చరించింది. రైళ్లలో లేదా స్టేషన్లలో అటువంటి వస్తువులను తీసుకెళ్లడం




వలన భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తుందని.. ఇది చుట్టుపక్కల ఉన్న ప్రయాణీకులందరికీ అత్యంత ప్రమాదకరమని అధికారులు చెబుతున్నారు. రైలులో మండే, పేలుడు స్వభావం గల వస్తువులను తీసుకెళ్లడం రైల్వే చట్టం 1989 లోని సెక్షన్ 164 మరియు 165 ప్రకా రం రూ.1000 వరకు జరిమానా లేదా 3 సంవత్స రాల జైలు శిక్ష లేదా రెండూ విధించద˘గిన నేరమని అధికారులు చెబుతున్నారు. కాబట్టి రైల్వేశాఖ నిషేదాలను దృష్టిలో ఉంచుకొని రైళ్లలో లేదా రైల్వే ప్రాంగణంలో బాణసంచా లేదా ఇతర పేలుడు, మండే స్వభావం గల వస్తువులను లగేజీ, పార్శిల్‌గా తీసుకెళ్లవద్దని ప్రయాణికులకు రైల్వేశాఖ హెచ్చరిస్తోంది. ప్రజా భద్రత దృష్ట్యా, రైళ్లలో లేదా స్టేషన్లలో బాణ సంచా లేదా ఏదైనా ఇతర అనుమానా స్పద, ప్రమాదకరమైన పేలుడు , స్వభావం గల పదా ర్థాలను గమనించినట్లయితే, రైల్వే వారు అవసరమైన చర్యలను తీసుకునే నిమిత్తం వెంట నే సమీపంలోని రైల్వే సిబ్బందికి తెలియజేయ వచ్చు లేదా భద్రతా హెల్ప్‌లైన్ -139 కాల్ చేయగలరని దక్షిణ మధ్య రైల్వే కోరుతోంది.




## కారు టైర్లు ఎక్కువ కాలం రావాలంటే ఇలా చేయండి!



కారు మెయింటెయిన్ చేసేవారికి కారు టైర్లతో చాలా సమస్యలు వస్తుంటాయి. త్వరగా గ్రిప్ అరిగిపోవడం, మైలేజ్ తగ్గడం.. ఇలా టైర్లతో చాలానే ఇబ్బందులుంటాయి. అయితే కారు టైర్లను సరిగ్గా చూసుకోవడం తెలిస్తే టైర్ల జీవితకాలం పెరగడంతోపాటు కారు పెర్ఫామెన్స్ కూడా ఇంప్రూవ్ అవుతుంది. అసలు టైర్ల విషయంలో ఎలాంటి కేర్ తీసుకోవాలంటే.. కారులో టైర్లు అనేవి చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కారు పెర్ఫామెన్స్ టైర్లపై కూడా ఆధారపడుతుంది. అలాగే టైర్లు పాడయితే వాటిని మార్చడం కూడా ఖర్చుతో కూడుకున్న విషయం. అయితే ఆటో మొబైల్ నిపుణుల ప్రకారం కారు టైర్లు ఎక్కువకాలం రావాలంటే టైర్ల గురించి కొన్ని బేసిక్ విషయాలు తెలుసుకుని సరిగ్గా మెయింటెయిన్ చేస్తే చాలు. టైర్ల జీవితకాలం రెట్టింపు అవ్వడమే కాకుండా డబ్బు కూడా ఆదా అవుతుంది. కారు సేఫ్టీ కూడా పెరుగుతుంది.

**టైర్ ప్రెజర్ ఇలా..**
కారు వాడేవాళ్లు ఎప్పటికప్పుడు టైర్ ప్రెజర్ ను చెక్ చేయడం చాలా ముఖ్యం. ప్రతి 10 లేదా15 రోజులకు ఒకసారి టైర్ ప్రెజర్‌ను చెక్ చేస్తుండాలి. గాలి తక్కువగా ఉన్న టైర్లు అంచులలో వేగంగా అరిగిపోతాయి. గాలి మరీ ఎక్కువగా ఉంటే టైరు మధ్య భాగం అరిగిపోతుంది. కాబట్టి సరైన ప్రెజర్ నింపడం ముఖ్యం.

**టైర్ రొటేషన్**
ప్రతి 10 వేల కిలోమీటర్లకు మీ టైర్ల రొటేట్ చేస్తుండాలి. అంటే ముందు టైర్లు వెనక భాగంలో అమర్చి వెనుక వాటిని ముందు అమర్చాలి. ఇలా టైర్లను మార్చడం వల్ల కారులోని నాలుగు టైర్లు సమానమైన జీవితకాలాన్ని ఇస్తాయి. స్టీరింగ్ మరియు బ్రేకింగ్ కారణంగా ముందు టైర్లు వేగంగా అరిగిపోతాయి. వాటిని రొటేట్ చేయడం వల్ల నాలుగు టైర్లకు సమానమైన గ్రిప్ లభించే అవకాశం ఉంటుంది.

**వీల్ అలైన్ మెంట్**
చాలా కార్లలో నాలుగు టైర్లు భూమికి సమానంగా ఉండవు. దీనివల్ల తెలియకుండానే మీ వాహనం ఒక వైపుకు వంగి ఉన్నట్లు అనిపిస్తుంది. దీన్ని సరిచేయడం కోసం ప్రతి 5,000 కిలోమీటర్లకు ఒకసారి వీల్ అలైన్ మెంట్ చెక్ చేయించాలి. దీని వల్ల కారు బ్యాలెన్సింగ్ సరిగ్గా ఉంటుంది. ప్రమాదాల అవకాశం తగ్గుతంది.

## మాజీ కార్పొరేటర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, అక్టోబర్ 14 ( నినాదం ) :** అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కొత్త రామారావుని వారి నివాసంలో పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, రహీం, రాజశేఖర్, పాషా భాయ్, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షుడు నాగు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, అక్టోబర్14 (నినాదం) :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం పట్ల నరసింహ గౌడ్ ని ఆయన అభినందించారు. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## భూముల రిజిస్ట్రేషన్‌పై విచారణ జరిపించాలి



**సిద్దిపేట(నినాదం):** జిల్లా కేంద్రంలోని సర్వే నంబర్ 974, 975, 978, 979లపై ఉన్న భూముల రిజిస్ట్రేషన్‌ల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోని విచారణ జరిపించాలని, రంగదాంపల్లికి చెందిన రాగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాగం శ్రీనివాస్ మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా తమ పూర్వీకుల భూములను స్థానిక రెవెన్యూ అధికారులు ఇతరుల పేరుపై మార్పిడి చేశారని, ఆరోపించారు. ప్రస్తుతం నివాసముంటున్న భూమలను వ్యవసాయ భూములుగా రికార్డులలో చూపిస్తు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కేసు కోర్టు పరిధిలో ఉండగా, రెవెన్యూ అధికారులు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. కోర్టులో ప్రతివాదులు వేసిన ఫిల్‌లను న్యాయ స్థానం కొట్టివేసిందన్నారు. అందువలన జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని క్షేత్ర స్థాయిలో విచారణ చేయించి, న్యాయం చేయాలన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన సదస్సు




**అల్వాల్, అక్టోబర్ 14 (నినాదం) :** సిపి ఆర్ పై అవగాహన కల్పించిన డాక్టర్ శ్రీకాంత్ సిపిఆర్ అనగా మనిషి యొక్క గుండె కొట్టుకోవడం ఆగినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకొని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే చర్యలు పునరుద్ధరణ చేయు అత్యవసర ప్రక్రియ తక్షణమే హృదయ శ్వాస కోస పునరుజీవన చర్య గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చును వాహనదారులు ప్రమాదాలు జరిగిన వెంటనే 108 అంబులెన్స్ గానీ 100కు గాని సమాచారం ఇవ్వాలని దగ్గర్లో ఉన్న హాస్పిటల్స్ కు తరలించే ప్రాణాలను కాపాడాలని రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు గుండెపోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్సగా సిపిఆర్ పైన అవగాహన ఉండాలని డాక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్వాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సిపిఆర్ పైన క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సిఐ ప్రశాంత్, డి ఐ తిమ్మప్ప, డాక్టర్లు అనఘ్, శైలజ సురేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు




**అల్వాల్, అక్టోబర్ 14 (నినాదం) :** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ శ్రీకాంత్ ,అల్వాల్ సీఐ ప్రశాంత్, లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని ఐదు ఏళ్ల చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో వ్యాధికి టీకా తప్ప మరొక పరిష్కారం లేదు కాబట్టి పిల్లలు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహించకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐ తిమ్మప్ప, సురేందర్ రెడ్డి, డాక్టర్లు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌కు దీటుగా పనులు నిర్మిస్తాం

**పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో అదునుతంగా ప్రయివేట్ ఫంక్షన్ హాల్లకు దీటుగా నిర్మిస్తున్నా మని, పేద, మధ్యతరగతి ప్రజలు పెళ్లిలు చేసుకోవడానికి ఇందులో పైన స్టేజి పక్కన రెండు గదులు, దీపాలు, విశాలమైన హాల్, అధునూతన టైల్స్, పార్కింగ్ వంటి సకల వసతులతో నిర్మిస్తు న్నామని పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలి పారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో 2000 గజాలలో రూ.1 కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకై పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ముస్లిం సమాజం కోసం అందరికి అందుబాటులో ఉండే విదంగా, అన్ని హంగులతో, సకల సౌకర్యా లతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను 2000 గజలలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడ కూ డదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ ఫంక్షన్ హాల్ మైనార్టీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మైనారిటీల అభివృద్ధి సమస్యలపై చర్చించుకోవడానికి చిన్న చిన్న సమావేశాలు, బర్త్ డే పార్టీలు, వివాహాలు, పొదుపు సమాఖ్య మహిళా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణముపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మైనారిటీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూములు లాక్కుంటే చావే దిక్కు
## పులుసు మామిడి రైతులు



**వికారాబాద్, అక్టోబర్ 14(నినాదం):** వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండలం, పులుసు మామిడి గ్రామానికి చెందిన రైతులు ట్రిబుల్ ఆర్ రహదారి కోసం తమ భూములను తీసుకుంటే తమకు ఇక జీవనాధారం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తమ పొలాల వద్ద పురుగుల మందు డబ్బాలతో నిరసన తెలియజేశారు.రైతు దేవయ్య మాట్లాడుతూ నా దగ్గర రెండు ఎకరాల పొలం ఉంది. ఆ పొలంలో బావి తవ్వడానికి 20 లక్షల రూపాయల అప్పు చేశాను. ఇంకా ఆ అప్పు పూర్తిగా తీర్చలేకపోయాను. ఇప్పుడు ఆ భూమి ట్రిబుల్ ఆర్ రోడ్డులోకి వెళ్తుందని చెప్పారు. ఇది విని గుండె ఆగిపోయినంత పని అయిందిని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రైతు మల్లారెడ్డి మాట్లాడుతూ, నాకు నాలుగు ఎకరాల పొలం ఉంది. ఇద్దరు కొడుకులు డిగ్రీలు చదివి, తమ పొలంలోనే వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ భూమి పోతే మా కుటుంబం రోడ్డు మీద పడుతుంది. మా కొడుకులకు పెళ్లి కూడా కష్టమవుతుంది అంటూ కన్నీరు పెట్టుకున్నారు. అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, నా పొలంలో సంవత్సరానికి మూడు పంటలు పండుతాయి. ఎక్కువగా పూలు సాగు చేస్తాను. ప్రతి సంవత్సరం దాదా పు పది లక్షల రూపాయల వ్యవసాయం చేస్తుంటాం. మా కుటుంబానికి చెందిన దాదాపు 100 ఎకరాల భూమి ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టులో పోతుంది. అందులో వందల సంఖ్యలో బోర్లు, బావులు ఉన్నాయి. ప్రభుత్వం మా గోడు విని, పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మించాలి. లేదంటే మా కుటుంబాలు పొలాల వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందిని హెచ్చరించారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణలో రంగారెడ్డి జిల్లా టాప్

**జిల్లా మహిళా అధ్యక్షురాలు**
**శ్రీజ్యోతి భీమ్ భరత్**



**చేవెళ్ల అక్టోబర్ 14 (నినాదం):** ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం అయిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 20వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగింది. సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు శ్రీజ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే! ఓట్ చోరీకి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నుంచి నాయ కులు మొదలు కార్యకర్తలు దాకా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ విజయానికి నాతో పాటు సహాయ సకరాలు అందించిన జిల్లా నాయకురాళ్ళు, నియోజకవర్గ అధ్యక్షురాలు, బ్లాక్ మండల మున్సిపల్, అధ్యక్షురాలు కార్యకర్తలకు శ్రీజ్యోతి బీమ్ భరత్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ అన్నారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ. 1 కోటి 45 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు, వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ బందోబస్తు మధ్య జవహర్‌నగర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

**కైకిలి చేసుకొని బతికే టోలం..**
**మాపైనే మీ ప్రతాపమా?**
**ఇందిరమ్మ రాజ్యంలో.. పేదలు**
**జీవించ వద్దా.. అంటూ గగ్గోలు**







**జవహర్ నగర్, అక్టోబర్ 14 (నినాదం):** ఇందిరమ్మ రాజ్యం అంటే పేదోడికి అండగా నిలుస్తుందని అనుకుంటే పేదలను ఇబ్బందులకు గురిచేస్తుంది అనుకోలేదని ప్రజాపాలనలో పేదలకు నిలువ నీడ లేకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమా?...... అంటూ జవహర్ నగర్ ప్రజలు కన్నెర చేశారు. కైకిలి చేసుకుని బతికేటోళ్ళం మాపైనే మీ ప్రతాపమా వర్షాలకు ఇల్లు కురుస్తున్నాయి పిల్లలు పెళ్లిలకు వచ్చారు రేకులను కూల్చి స్లాబ్ వేసుకుందామనుకుంటే అక్రమం అంటూ రెవెన్యూ అధికారులు కూల్చడంతో మా జీవితాలను అగమ్య గోచరంగా మారుతున్నాయి అంటూ ప్రభుత్వం పై పేదలు దున్నత్తి పోశారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ల సమక్షంలో మంగళవారం పోలీసు బందోబస్తు మధ్య పహారా మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వానికి ఇంటి పన్ను కరెంటు విద్యుత్ నల్లా బిల్లులు ఎన్నో ఏళ్ల నుంచి చెల్లిస్తున్నాం కూలికి వెళ్తేనే కడుపు నిండే స్థితిలో జీవనం సాగిస్తూ బతుకు వెల్లదీస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మా పేదల ఇళ్ల పైన ఎందుకు టార్గెట్ చేస్తూ కూలుస్తుందని బోరుణ విలపించారు. గాడిద కష్టంలో కష్టపడుతూ పైసా పైసా కూడా పెట్టి ఇంటిని కట్టుకుందాం అనుకుంటే రెవెన్యూ అధికారులు మా పేదల ఇళ్లపై బుల్డోజర్ల తో ప్రతాపం చూపడం మీకు తగునా అంటూ ప్రశ్నించారు. ఏలనాటి నివసించే పేదలు అవసరాల నిమిత్తం కట్టుకునే ఇళ్లను ప్రభుత్వం విచారణ చేసి పర్మిషన్లు ఇవ్వాలని పేద ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రమేష్, సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్లు రామ్ నర్సిరెడ్డి, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మా ఇంటిని కూల్చితే మీకు పాపం తలుగుతుంది: ఇమ్రాన్ జవహర్ నగర్ కార్పొరేషన్లో మాలాంటి పేదల ఇంటినీ కూల్చితే పాపం తలుగుతుందని 2012లో స్థలం తీసుకొని అప్పుడు స్తోమత లేకపోవడంతో గత ఏడాది చిన్నపాటి రేకుల ఇంటిలో నిర్మించుకున్నాం. కిరాయిలు చెల్లించలేక చిన్న గుడిసె నిర్మించుకొని బతుకు వెల్లడిస్తుంటే ప్రభుత్వం మాపై ప్రతాపం చూపుతూ బుల్డోజర్ తో కూల్చివేసింది. మేము ఎక్కడ ఉండాలి సార్? మాకు నిలువ నీడ లేకుండా చేయడం మీకు మంచిది కాదు. మున్సిపల్ కార్పొరేషన్ లో ఇళ్లను జవహర్ నగర్ పేద ప్రజలు ఆగ్రహం కట్టలు పెంచుకుంది పేదోడికి కల ఇంటి నిర్మా ణం, అలాంటి మా గూడు చెదురుతుంటే గుండెలు అలసిపోయి ప్రజలు ఆగ్రహంతో మా ఇళ్లను కూల్చ వద్దు అంటూ రెవెన్యూ అధికారులపై, పోలీసు లపై రాలురువారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా యి. వెంటనే పోలీసులు గొడవను సద్దు మణిగేలా చేశారు.

## దుమ్ము, దూళితో తీవ్ర ఇబ్బందులు

**మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌లకు వినతిపత్రం అందజేత**



**సిద్దిపేట(నినాదం):** ఫారాబాయిల్డ్, మిల్లు, క్రషర్ ల వలన వెలుబడే దుమ్ము, దూళి తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పట్టణంలోని 15 వ వార్డు ఇమాంబాద్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత యాజమాన్యాలకు దుమ్ము రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పినా వినిపించుకోవటం లేదంటూ మంగళవారం నాడు వార్డు కౌన్సిలర్ పాతురి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సదానందం, మునిసిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ లకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మాటాడుతూ సిద్దిపేట నుండి 15వ వార్డు ఇమాంబాద్ కు సిరిసిల్ల రోడ్డు మీదుగా వెళ్లే సమయంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి శ్రీబాలాజి ఇండస్ట్రీస్, చింత గింజలు మిల్లు, కాంక్రీట్ రెడి మిక్స్ నుండి వెలువడే దుమ్ము దూళి విపరితంగా రావడం వల్ల వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ము కళ్ళలో పడికంటి సమస్యలతో ఆసుపత్రి పాలు అవుతున్నారన్నారు.విషయం ప్యాక్టరీల యాజయాన్యల దృష్టికి తెసుకెళ్ళినా వారు పట్టించుకోకుండా ఇష్టమొచ్చి నట్లు వ్యవహరిస్తూ నిబంధనలు ఉల్లఘించి వ్యవహరిసిస్తున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టి లో ఉంచుకుని ఫ్యాక్టరీలు, మిల్లుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని సంజీవరెడ్డి, ఉప్పెన గౌరీ శంకర్, మార్క వెంకటేష్, మందాపురం వెంకట్ రెడ్డి, పుల్లూరు కుంటయ్య, పుల్లూరు రాజు, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**రోడ్ల దుస్థితిని పరిశీలించి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాం పేట్ లోని రోడ్ల అధ్వాన పరిస్థితి పైన క్షేత్రస్థాయి పర్యటన చేశారు. నిజాంపేట రోడ్ల దుస్థితి నిరసిస్తూ బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో స్పెషల్ ఆఫీసర్ పరిపాలన కొనసాగుతున్నప్పటికి ఇక్కడున్న అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన ప్రజా పాలన అటకెక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద నుండి కమాన్ వరకు రోడ్ల పై గుంతలు పడి ట్రాఫిక్ సమస్యతో వాహ నదారులు ఇబ్బందుల గురవుతున్నారు. రెండు నెలల క్రితం అంబేద్కర్ స్టాచ్ వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన తెలియజేస్తే హుటాహుటిన రోడ్డుపైన కంకర చల్లి అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. గతుకుల రోడ్ల పై వాహనదారులు వాహనాల నడపడానికి ఇబ్బంది పడుతుంటే వారి దగ్గర నుండి చలానా రూపంలో ఏ విధంగా డబ్బులు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత డిపార్ట్మెంట్ వారికి టార్గెట్లు పెట్టి వాహనదారులు నుండి చలాన్ల రూపంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అని గతంలో శంకుస్థా పనలతో ఊదరగొట్టిన ప్రస్తుత హ్యాట్రిక్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా శంకుస్థాపనలతోనే కాలం వెళ్లబుచ్చుతుందని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఇక్కడ ఉన్న కమిషనర్ ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల పైన చూపుతున్న శ్రద్ధ ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనలో చూపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాంపేట మెయిన్ రోడ్డు పై పరిస్థితి ఈ విధంగా ఉంటే నిజాంపేటలోని వివిధ కాలనీలలో రోడ్లు మరమ్మత్తులు చేయక డ్రైనేజీ మూతలు లేక చెత్త, దోమల సమస్యతో ప్రజలు బాధపడుతున్నారని, ఎన్ని వినతి పత్రాలు సమర్పించిన దున్నపోతు పైన వాన కురిసినట్టుగా ఉంది కానీ సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. ఇకనుండి నిజాంపేట ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రతి కాలనీలో భారతీయ జనతా పార్టీకి సంబంధించిన నాయ కులు కార్యకర్తలు తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉంటుందన్నారు. ఇప్పటికైనా రాజకీయాలు మాని ప్రజలకు కావలసిన కనీస మౌలిక వసతుల కల్పనలో ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, అధికా రులు పనిచేయాలని డిమాండ్ చేశారు. నిజాంపేట ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గుప్తా, సచిన్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ అధ్యక్షులు పద్మ ప్రసాద్, నిజాంపేట బీజేవైఎం అధ్యక్షులు రాజ శేష్, ఉపాధ్యక్షులు సాయికిరణ్ తో పాటుగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కిషోర బాలికలు ఆరోగ్యంపై అవగాహన

**వెల్స్‌ఫన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ**




**చేవెళ్ళ అక్టోబర్ 14(నినాదం):** కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,వెల్స్ ఫన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని, కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్,లొ కిషోర్ బాలికల, ఆరోగ్యం, బాల్య వివాహాలపై,,ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ సురేఖ పాల్గొని పాల్గొన్నారు. ఈనెపద్యంలో వారు మాట్లాడుతూ, కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు., బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగా హన కల్పించారు. అనంతరం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల, తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ లొ విద్యార్థులకు కెరిర్ గైడెన్స్ అవగా హనను దాదాపు 300 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా రెడ్డి, గర్ల్స్ స్కూల్ కౌకుంట్ల, తంగడపల్లి స్కూల్స్ హెచ్ఎంలు, విద్యార్థులు వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీసీట్ వెల్సఫన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణం రాతితో చేపట్టాలి

**దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం**

**బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**



**వేములవాడ, అక్టోబర్ 14 (నినాదం) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కాంక్రీటు కాకుండా సంప్రదాయ రాతి నిర్మాణానికే ప్రాధాన్యం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ రాజన్న ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టగా, దర్శనాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా ఆలయ ఆవరణలోనే దర్శనాలు, అర్జిత సేవలు కొనసాగించాలన్న పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని అన్నారు. భక్తుల విశ్వాసాలను కాపాడడం, హిందువుల మనోభావాలను గౌరవించడం బీజేపీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధికి తామెప్పుడూ వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరుతో భక్తులపై అన్యాయం జరగకూడదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, నాయకులు ఎర్రం మహేష్, పొన్నాల తిరుపతిరెడ్డి, లింగంపల్లి శంకర్, సంటి మహేష్, రేగుల రాజ్ కుమార్, మెరుగు లక్ష్మణ్, పిన్నింటి హనుమాన్లు, వివేక్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులపై పోలీస్‌లకు పిర్యాదు

**ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు**

**పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్**



**జమ్మికుంట, అక్టోబర్ 14 (నినాదం):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై టీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జే కే పొనగంటి శ్రీధర్ సందీఫ్ మొలుగూరి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ అలాం**




**కరీంనగర్, అక్టోబర్ 14 (నినాదం):** యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్య, తదితర శాఖల అధికా రులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదా ర్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై పాఠశాల లు, కళాశాలల్లో, బహిరంగ ప్రదే శాల్లో అవగాహన కల్పించాలని సూచిం చారు. పోలీస్, ఎక్సైజ్, విద్యాధికారులు కలిసి రోడ్ల పక్కన పాఠశాలలు, పాన్ షాపుల్లో తనిఖీ లు చేయాలని పేర్కొన్నారు. విద్యా ర్థుల ప్రవర్తనను నిత్యం గమనిం చాలని ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులకు సూచిం చారు. అవగా హన కార్యక్రమాల్లో విద్యార్థుల ను భాగస్వాములను చేస్తూ మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామా లపై ఉపన్యాసం, చిత్రలే ఖనం పోటీలు నిర్వహిం చాలని పేర్కొన్నారు. కరీం నగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ., మత్తు పదా ర్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు అందు బాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా మత్తు పదార్థాల కేసులను వివరిం చారు. మాదిక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నశా ముక్త్ భారత్ అభియాన్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీడబ్ల్యూఓ సరస్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**జమ్మికుంట, అక్టోబర్ 14 (నినాదం):** జిల్లా కలెక్టర్, వైద్యాధికారి ఆదేశానుసారం మంగళవారం వావిలాల గ్రామంలోని రైతు వేదికలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారికి సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జమ్మికుంట మండల పరిధిలోని ఉద్యోగులు,ఐసిడిఎస్ ఉద్యోగులు, యువకులు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలకు, వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ వరుణ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,కార్డియో పల్మనరీ రీసస్టి టేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు లేదా ఇతర అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపిఓ వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, ఏఈఓ అర్చన, హెల్త్ సూపర్వైజర్ సదానందం,నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్ట్ రాజశ్రీధర్ రావు, ఏఎన్ఎం రమ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, యూత్ మెంబర్స్, ఆశ కార్యకర్తలు, వివిధ విభాగాల సిబ్బంది, గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా నాకాబందీ నిర్వహణ



**నూతనకల్ అక్టోబర్ 14(నినాదం):** మండల కేంద్రం జిల్లా సరిహద్దు మార్గాలలో ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నాకాబందీ నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఎస్సై నాగరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా, ప్రభుత్వం నిషేధ గుట్కా,గంజాయి, రాత్రి సమయంలో దొంగతనాలు, అక్రమ ట్రాన్స్ పోర్ట్,పేకాట, మట్కా తదితర అసాంఘిక కార్యక్రమాలపై నాకాబందీ నిర్వహించడం జరుగు తుందన్నారు.ఇందులో భాగంగా వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు ఉన్నాయా లేదా పరిశీలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు.పోలీస్ ఇబ్బంది పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో స్కౌట్స్,గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 14(నినాదం):** స్థానిక మంకమ్మ తోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచ ర్ వేడుకలను పాఠశా ల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , భాలాజీ, కవిత లు స్కౌట్ మరియు గైడ్స్ లకు స్కార్ఫ్ మరియు బ్యాడ్జను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు “సిద్ధంగా ఉంటాము” అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ మరియు రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ మరియు విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు పాల్గొన్నారు.

## ఏఐసిసి పరిశీలకుడిని సన్మానించిన రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 14(నినాదం):** కరీంనగర్ డిసిసి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం కరీంనగర్ విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకుడు శ్రీనివాస్ మానే హంగల్ ఎమ్మెల్యే కర్ణాటక ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణను మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిశారు. వారిద్దరితో పలు అంశాలపై చర్చించారు. అనంతరం డిసిసి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో వెలిచాల రాజేందర్ రావు ఏఐసీసీ పరిశీలకులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు.

# పార్టీకి ప్రజలకు మధ్య సమన్వయకర్తగా పనిచేయడమే అధ్యక్షుని అర్హత

**కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో కార్యకర్తల ప్రజాభిప్రాయ కీలకమైనది**

**శ్రీనివాస్ మనె, ఎమ్మెల్యే, ఏఐసిసి పరిశీలకులు**




**కరీంనగర్, అక్టోబర్ 14 (నినాదం):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్రానికి చెంది న హంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మనె టిపిసిసి ఉపాధ్య క్షులు ఆత్రం సుగుణ, చిట్ల సత్య నారాయణ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొం డూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భ ంగా శ్రీనివాస్ మనె మాట్లాడు తూ, దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టిం చింది, కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమిం చకుండా క్షేత్రస్థాయిలో బ్లాక్ మం డల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘా లు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారో ప్రజా పాలనలో భాగ స్వాములై సమన్వయకర్తగా పనిచే య గలుగుతారో, అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది. ఈ నియామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతం అయింది, ఆరో రాష్ట్రంగా తెలం గాణలో ఈ ప్రక్రియ ప్రారంభిం చడం జరిగింది తెలంగాణ రాష్ట్రం లో కూడా 22 మంది ఏఐసీసీ పరిశీలకులు, పిసిసి పరిశీలకులతో పాటు దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టిం చింది, కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమించ కుండా క్షేత్రస్థాయిలో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారో మరియు ప్రజా పాలనలో భాగస్వాములై సమన్వయకర్తగా పనిచేయ గలు గుతారో, అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది. ఈ నియామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతం అయింది, ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కూడా 22 మంది ఏఐసీసీ పరిశీలకులు పిసిసి పరిశీలకులతో రాష్ట్రవ్యాప్తంగా నూ తన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నియామక ప్రక్రియ కొనసాగుతు న్నది, అందులో భాగంగా కరీం నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తూ, ఎవరైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది ప్రజా అభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత ఆ నివేదికను పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోని యాగాంధీ, రాహుల్ గాంధీ కి ఇత ర ముఖ్య నేతలకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పిసిసి కోఆర్డినేటర్ బాలకృష్ణ పాల్గొన్నారు

## 17న రాజన్న కోడెల పంపిణీ



**వేములవాడ, అక్టోబర్ 14(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను ఈ నెల 17 శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 200 కోడెల జతలను శు క్రవారం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో సంబంధిత వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు పత్రాలు వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. గురువారం ఉదయం వరకూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని కోడెలు తీసుకు వెళ్లని వారు పత్రాలతో రావాలని కలెక్టర్ తెలిపారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా చూసుకోవాలని సూచించారు.

## జమ్మికుంటలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రూట్ మార్చ్

**ప్రతి ఒక్కరిలో హిందూ భావం దేశభక్తి పెంపొందాలి**

**స్వయం సేవకుల పై పూల వర్షం కురిపించిన ప్రజలు**



**జమ్మికుంట, అక్టోబర్ 14 (నినాదం):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట ఖండ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి పురవీధుల గుండా స్వయం సేవకులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమ లో ఖండ కార్యవాహ దాసరి రవీందర్, ముఖ్య అతిథి డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రధాన వక్త దేవుని మురళి 200 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలో హిందూ భావం దేశభక్తి పెంపొందాలని ఈ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రూట్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ సేవకులపై జమ్మికుంట పట్టణ ప్రజలు మంగళహారతులు, పువ్వులతో స్వాగతం పలుకుతూ హిందూధర్మ స్థాపనకై పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రపంచ దేశాల లో ముందు ఉందని కొనియాడారు.



## ఆరోగ్య మహిళ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, అక్టోబర్ 14(నినాదం):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో “ఆరోగ్య మహిళ” కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హిమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ : ఇద్దరికి గాయాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లిజిల్లా పరిధిలోని బాంబులగడ్డ వద్ద రెండు కార్లు ఢీ కొట్టుకున్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డరు. భూపాలపల్లి నుంచి పెద్దపల్లికి వెళ్తున్న కారుకు కాటారం నుంచి భూపాల్‌పల్లికి వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తిరుపతి, జయలక్ష్మి దేవి గాయాలు కాగా 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఘటనపై తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

## పౌష్టికాహారంతో సర్వరోగాలు భవిష్యత్‌లో దరిచేరవు



**కోరుట్ల, అక్టోబర్ 14 (నినాదం):** మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలున్న సమతులాహారం అందిస్తే భవిష్యత్తులో రోగాలు దరిచేరవని, ఆరోగ్య సంరక్షణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అవగాహన కల్పించారు. పోషణ్ మాసోత్సవంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల కలిగే అనర్థాల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువు, చూసి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకుని, సప్లిమెంటరీ పోషకాహార కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరిపి పోషకాల లోపాన్ని అధిగమించడానికి పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలు వివరించారు. అంగన్‌వాడి టీచర్లు వివిధ రకాల వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల వలన కలిగే లాభాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారుల తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అధ్యక్షుడు డా. కనవేన తిరుపతికి ఘన సన్మానం



**జమ్మికుంట, అక్టోబర్ 14 (నినాదం) :** హుజురాబాద్ జమ్మికుంట ఐఎంఏ బ్రాంచ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సురక్ష ఆసుపత్రి డాక్టర్ కనవేన తిరుపతిని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సోమవారం ఐఎంఏ ఎన్నికలు నిర్వహించగా హుజరాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడిగా సురక్ష ఆసుపత్రి డాక్టర్ కనవేన తిరుపతిని డాక్టర్ల బృందం ఎన్నుకోగా మంగళవారం వారి ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్లు సుంకరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య వృత్తిలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యువ డాక్టర్ తిరుపతికి అరుదైన గౌరవం దక్కిందని ఇకపై మరింత బాధ్యతతో వైద్య వృత్తిని చేపడుతూ పేద ప్రజలకు తన సేవలను అందించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ పేద ప్రజలకు వైద్యంతో పాటు మందులు అందించాలని వారిని కోరారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి మా మద్దతు ఎప్పుడు ఉంటుందని పేద ప్రజల సంక్షేమం కోసం వారికి మా సహాయ సహకారాలు అందిస్తామని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ విద్యార్థి సంఘ నాయకులు అమ్మ వెంకటేష్ రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో సిరిసిల్ల సర్వేయర్



**వేములవాడ, అక్టోబర్ 14(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరో అవినీతి అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కరీంనగర్ ఎసిబి డిఎస్పీ బి.విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న వేణు గోపాల్, అతని ప్రైవేట్ అసిస్టెంట్ సూర్యవంశీలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ వలలో చిక్కారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు చిన్న బోనాల గ్రామానికి చెందిన ఓ రైతు తన 3 ఎకరాల భూమి సర్వే నిమిత్తం సర్వేయర్ ను సంప్రదించగా సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వడానికి రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో బాధితుడు మొదటగా రూ. 10 వేలు చెల్లించాడు. సర్వే పూర్తయిన తర్వాత మిగిలిన రూ. 20 వేలు సర్వేయర్ అసిస్టెంట్ చేతుల మీదుగా తీసుకుంటుండగా మెరుపు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు డిఎస్పీ వెల్లడించారు.

నినాదం
ఉమ్మడి వరంగల్ - నల్గొండ
బుధవారం తెలంగాణ
15 అక్టోబర్ 2025
ninadam.in

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మల్హర్ అక్టోబర్ 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం రుద్రారం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు అప్పాల కొమురయ్య, అతని వెన్నుముక సంబంధించిన శస్త్రచికిత్స జరుగగా పరామర్శించి కాసేపు సరదాగా ముచ్చటించి యోగక్షేమాలు అడిగిన మంథని బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, తన వెంట మాజీ సర్పంచ్ పగడాల ధనలక్ష్మి - నారాయణ , మాజీ ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్ , మాజీ వార్డ్ మెంబర్స్ కొమ్మెర లక్ష్మణ్, మడిపోజు వెంకట చారి, సీనియర్ నాయకులు కొటం సత్యనారాయణ , పగడాల పెద్ద లింగయ్య ,నోళ్ల సంపత్ , బడితల వెంకటస్వామి ,యూత్ నాయకులు కొటం రవి, సతీష్, పగడాల రాము, బడితల కార్తిక్, శ్రీరాముల ప్రశాంత్, చంద్రం శేఖర్, సంజయ్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాలెంక విజయ్‌కుమార్ ఇందిర దంపతులకు డాక్టరేట్



**మునుగోడు అక్టోబర్ 14 (నినాదం) :** నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం. నాంపల్లి మండలానికి చెందిన, గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులు సాధారణ జీవితం గడుపుతూ, ఉన్న దాంట్లో పది మందికి పంచుతూ.మహిళల అభివృద్ధి శ్రేయస్సు కోసం సేవలు చేస్తూ, దంపతులు ఇద్దరు. విజయ్ కుమార్ ప్రత్యేక వికలాంగుల 25 సంవత్సరాలుగా సేవ అందిస్తూ, మునుగోడు నియోజకవర్గంలోని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా,మూడుసార్లు మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా, ఒక్కసారి పోటీ చేయడం జరిగింది. రాజకీయం,విద్య, సామాజిక, దైవ సేవ, యువత కోసం, వయోవృద్ధులకు, వితంతువులకు చే యూత, అందిస్తున్నారు. కరోనా కాలంలో అవగాహన సదస్సులు, రక్తదాన శిబిరాలు, పల్స్ పోలియో, మొక్కలు నాటే కార్యక్రమం,రాత్రి బడులు, నెహ్రూ యువ కేంద్రం ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల స్థాయి అవార్డు, జిల్లా స్థాయి అవార్డు, రాష్ట్ర స్థాయి అవార్డు, అందుకోవడం జరిగింది. పేద నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం,సేవ, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.విజయ్ కుమార్ ఇందిర ఇద్దరు దంపతులు విభిన్న రంగాల్లో సేవలు చేస్తూ అంచెలు అంచెలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సందర్భంగా,న్యూ ఢిల్లీలోని మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూనివర్సిటీ వారు విశిష్ట గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేశారు. న్యూ ఢిల్లీలోని ది క్యాస్టెల్ ఆఫ్ ఆర్ట్ థియేటర్ లో నిర్వహించిన, గౌరవ డాక్టరేట్ అవార్డ్ ప్రధానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, దేశంలోని 18 రాష్ట్రాల నుంచి వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన వారికి అవార్డ్ లు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ సుస్మితా దేవ్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో సొంత లాభం తప్ప ఇతరులకు సేవ చేయాలనే వారు కనపడటం లేదన్నారు. ఒకవేళ కనిపించిన ఎవరో ఒకరు దానికి విరుద్ధంగా ఉంటారు.ఒకే కుటుంబంలోని (భార్య భర్త) దంపతులు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళ్తూ, నిస్వార్థ సేవలు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, మునుగోడు నియోజక వర్గం, నాంపల్లి మండలానికి చెందిన, గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులను అభినందించారు. రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇంకా ముందుకు వెళ్లి మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు గా మహిళా అభివృద్ధి కోసం. మహిళా సంఘాల నుండి ఒక్కో సభ్యురాలు స్వశక్తితో ఎదగడం కోసం తోడ్పడుతూ, కుటుంబం అభివృద్ధి పిల్లలు చదువుకై కృషి చేస్తూ రావాలన్నారు. అభివృద్ధి చెందితే దేశ అభివృద్ధి చెందుతుందని డాక్టర్ గాలెంక ఇందిర అన్నారు. గత 17 సంవత్సరాలుగా నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మహిళా సంఘాలు ఆర్థికంగా స్వావలంబన చెందేందుకు కృషి చేస్తూ, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సేవలు అంటూ వారికి భరోసా కల్పిస్తున్నందుకు గాను 2023లో ఐకాన్ ఉమెన్ అవార్డును అందుకోవడం జరిగింది.

# వేరుశెనగ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్

### కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** వనపర్తి వేరుశనగ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, వరి పంటతో పోల్చితే వేరుశనగ వేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి లాభాలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం కింద వేరుశనగ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై రైతులకు సబ్సిడీ కింద కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడికి వచ్చిన పలువురు వేరుశనగ రైతులతో మాట్లాడి పంట పెట్టుబడికి అయ్యే ఖర్చు వివరాలను పూర్తయిన తర్వాత వచ్చే దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ వరి పంటతో పోల్చితే వేరుశనగ వేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి లాభాలను పొందవచ్చని చెప్పారు. కాబట్టి రైతులు పంట మార్పిడి విధానాలను అవలంబించాలని, ఎప్పుడూ ఒకే రకం పంట కాకుండా నూనె గింజలను కూడా ఉత్పత్తి చేయాలని సూచించారు. వేరుశనగ నూనె గింజలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ముఖ్యంగా వనపర్తి వేరుశనగకు అఫ్లో టాక్సిన్ అనే శిలింద్రం లేకపోవడం వల్ల డిమాండ్ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందజేస్తున్న ఈ సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ విత్తనాలను పొందిన రైతులు పంట ఉత్పత్తి అయిన తర్వాత పెద్దమందడి ఎఫ్ పి ఓ కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సబ్సిడీ ద్వారా ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమంతో ఎకరానికి రైతులకు రూ.10 వేల పెట్టుబడి తగ్గుతుందని చెప్పారు. కాబట్టి రైతులు ఈ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వేరుశనగ ద్వారా మంచి దిగుబడిని సాధించాలని కలెక్టర్ సూచించారు. పంట ఉత్పత్తి విషయంలో రైతులకు వ్యవసాయ శాఖ తరఫున శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో, ఏడిఏ, ఏఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కమీషన్ బకాయిలతో ఇబ్బందులు

# ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు



**నల్లబెల్లి అక్టోబర్ 14 (నినాదం ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రేషన్ డీలర్లు గత ఆరు నెలలుగా కమిషన్‌లు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి కమిషన్ బకాయిలు విడుదల కాకపోవడంతో దుకాణాల నిర్వహణ రవాణా ఖర్చులు సహాయకుల వేతనాలు వంటి భారం రేషన్ డీలర్ల భుజాలపై పడిందని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు యార మధుకర్ తెలిపారు.అతను మాట్లాడుతూ ,ప్రతి నెలా కష్టపడి సరుకులను పంపిణీ చేస్తూనే ఉన్నాం. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వ్యక్తిగతంగా రుణాలు తీసుకొని వ్యవస్థను కొనసాగిస్తున్నాం. కానీ ఆరు నెల లుగా కమిషన్ రాకపోవడం వల్ల ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని పేర్కొన్నారు.రేషన్ డీలర్ల సంఘం వివరించిన ప్రకారం గత ఆరు నెలలుగా బకాయిగా ఉన్న కమిషన్‌ల కారణంగా అనేక మంది డీలర్లు దుకాణాల నిర్వహణలో కష్టాలు ఎదుర్కొంటున్నారు. రవాణా ఖర్చులు, అద్దె, విద్యుత్ బిల్లులు, సహాయకుల వేతనాలు ద్వారా భరించాల్సి వస్తోందని తెలిపారు. ఇప్పటికే జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు అనేకసార్లు డీఎస్ఓ, కలెక్టర్, సివిల్ సప్లై కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే పెండింగ్ కమిషన్ విడుదల చేయాలి. లేకపోతే రేషన్ దుకాణాల నిర్వహణ అసాధ్యమవుతుంది. రాష్ట్ర కమిటీ బంద్ పిలుపునిస్తే, షాపులను స్వచ్ఛందంగా మూసి సమ్మెలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాం అధ్యక్షులు హెచ్చరించారు.రేషన్ డీలర్ల సమస్యలను గుర్తించి, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరుతున్నారు. ఆలస్యం చేస్తే, మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం)** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో నిర్మాణానికి నోచుకొని వినియోగించకుండా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కొందరు విద్యార్థులను బయట కింద కూర్చోబెట్టడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ విద్యార్థినులను తరగతి గదిలోనే కూర్చోబెట్టాలని కోరారు. మరుగుదొడ్లు, తరగతి గదుల విషయంలో విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా అదనపు తరగతి గదుల నిర్మాణం గురించి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందని, ఈ అంశంపై ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## పాఠశాలల పరిశీలన బృందాల ఏర్పాటు విరమించుకోవాలి

### - డిటిఎఫ్ జిల్లా శాఖ నాయకుల డిమాండ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల తనిఖీల కొరకు తనిఖీ బృందాల పేరుతో ఏర్పాటు చేస్తున్న ప్రయత్నాలు వెం టనే విరమించుకోవాలని వీరి స్థానంలో ఎంఈఓ లను డిప్యూటీ ఇఓ ,డిఇఓ లను శాశ్వత ప్రాతిప దికన నియమించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, తిరుపతి డిమాండ్ చేశా రు. ప్రభుత్వ పాఠశాలలో పనిని మెరుగుపరచడానికి ఉపాధ్యా యులను తరగతి గదులకు పరిమి తం చేయాల్సిన పరిస్థితుల్లో పాఠశాలలకు తనిఖీ బృందాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 168 బృందాలను ఏర్పాటు చేయటం ద్వారా 1473 మంది ఉపా ధ్యాయులను బడికి దూరం చేసే కార్యక్రమాన్ని ప్రభు త్వం చేపట్టడం శోచనీయమని వా రు అన్నారు. ఇప్పటికే పరిశీలన అధికారులు మండల విద్యాధికారు లు, ఉపవిద్యాధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు శాశ్వత ప్రాతి పదికన నియామించక పోవడం మూలంగా పాఠ శాలల పరిశీలన రోజుకు తగ్గిపోతూ ఉంద న్నారు. పరిశీలనా అధికారులను శాశ్వత ప్రాతి పదిక నియ మించాల్సిన స్థితిలో పాఠశాల పరి శీలన బృందాల పేరుతో పాఠశా లల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా బోధన చేసేటువంటి ఉపాధ్యా యు లకు కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే పరిస్థితి లేదన్నారు. ఈ బృందా లలో కూడా పైరవీకారులకి, అధికారుల కి అను కూలంగా ఉండే ఉపాధ్యా యులకు అవకాశాలు ఇచ్చే పరి స్థితులు కూడా ఉన్నాయని ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ తనిఖీ బృందాల్లో పనిచేయ డానికి వెళుతున్న వారి స్థానాల్లో మరి కొంతమందిని డిప్యూటేషన్ మీద పంపడం ఇదంతా పాఠశా లలను నిర్వీర్యం చేయడానికి చేస్తు ప్రయత్నాల్లో భాగంగానే చూడా లని, ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ మీద ఎన్జీవోల పెత్తనాన్ని చూస్తు న్నామని, ప్రతిరోజు ఏదో ఒక ట్రై నింగ్ పేరుతో ఉపాధ్యాయుని బడి కి దూరం చేస్తూ ఉన్నారని వారు ఆరోపించారు. అనేక రకాలైన ప్రో గ్రాంలతో, కాంపిటీషన్స్ తో, డాన్స్ ప్రోగ్రామ్లతో ర్యాలీలతో పాఠశా లలో నడిచే పరిస్థితి కనబడటం లేదని ఈ పరిస్థితుల్లో తనిఖీ బృం దాలను నియమించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని వారు కోరారు

### దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 14 (నినాదం):** నర్సంపేట ఎ మ్మెల్యే దొంతి మాధవరెడ్డి. మాతృమూర్తి దొంతి కాంత మ్మ ఇటీవల మరణించడం జరి గింది. హనుమ కొం డ పట్టణంలోని దొంతి మాధవ రెడ్డి నివాసానికి వెళ్లి, దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన అప్పగించాలి

### -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** గత ఖరీఫ్, రబీ సీజన్ కు సంబంధించి ఎఫ్.సి.ఐకి అప్పగించాల్సిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశాన్ని నిర్వహించారు. గత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం సేకరించి రైస్ మిల్లర్లకు అప్పగించిన వడ్లు ఎన్ని, ఇప్పటి వరకు ఎంత బియ్యం అప్పగించారు అనే వివరాలను సమీక్షించారు. 2024-25 ఖరీఫ్ సీజన్లో జిల్లాలోని మిల్లర్ల నుండి రావాల్సిన సి.యం.ఆర్ ధాన్యం 95,909 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 80,815 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించడం జరిగిందని, ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇంకా 15,094 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించాల్సి ఉందని, రబీ సీజన్ కు సంబంధించి 1,57,796 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 61,710 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించడం జరిగిందని చెప్పారు. ఇంకా 96,697 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్ల నుండి రావాల్సి ఉందన్నారు.గత ఖరీఫ్ సీజన్ కు సంబందించి ఎఫ్.సి.ఐ కి అప్పగించాల్సిన ధాన్యం గడువును నవంబర్ 12 వరకు పొడిగించిన నేపథ్యంలో పెండింగ్ ఉన్న సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి.ఐ కు, సివిల్ సప్లై కు అప్పగించాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం చారు. సమీక్ష సందర్భంగా ఒక్కో మిల్లు వారిగా పెండింగ్ వివరాలు వెల్లడించిన అదనపు కలెక్టర్ ఇప్పటి నుండి ప్రతి రోజు రాత్రింబవళ్ళు మిల్లింగ్ చేసి గడువు లోపు ధాన్యం అప్పగించాలని లేని పక్షంలో బ్లాక్ లిస్టు లో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. పెండింగ్ ఎక్కువ ఉన్న మిల్లలను తనిఖీ చేసి వడ్లు ఉన్నాయా లేవా ఎ.బి.సి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్.సి.ఐ, సివిల్ సప్లై కు అప్పగించాల్సిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో ధాన్యం రిజెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ తో పాటు రబీ సీజన్ కు సంబందించిన బియ్యాన్ని సైతం యుద్ధ ప్రాతిపదికన మిల్లింగ్ ఆడించి ధాన్యం అప్పగించాలని ఆదేశించారు. మిల్లింగ్ ఆశించకుండా, బియ్యం అప్పగించకుండా ఎంచేస్తున్నారని మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం అప్పగించకుంటే బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం సివిల్ సప్లై అధికారి జగన్మోహన్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు

## హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయండి



**నూతనకల్ అక్టోబర్ 14(నినాదం):** కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డులను ఆ పార్టీ మండల కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులతో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు గారెంటీలు ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు.అబద్ధం హామీలు గుర్తుచేయడానికే కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగారెడ్డి,సాయిల్ గౌడ్,లింగారాజు,పరమేష్,వస్త్రం నాయక్,విద్యాసాగర్, విజయ్ కుమార్,నాగు నాయక్,పరమేష్, రామ్మూర్తి,కోటేష్,నెహ్రూ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఇచ్చి బాల్యంతో ఆటలొద్దు



**నూతనకల్ అక్టోబర్ 14 (నినాదం):** పట్టుమని పదేళ్లు కూడా రాకు న్నా అప్పుడే బైక్ నడపడానికి ఆసక్తి చూపిస్తున్నారు. నేటితరం పదేళ్ల అబ్బాయిలే బైకులు నడు పుతూ రోడ్లపైకి వచ్చి ప్రమాదా లకు గురి కావడమో లేక ప్రమా దాలు చేయడము వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి.. తెలిసి తెలియని వయసులో వేగంగా నడుపుతూ హీరోల్లా ఫీల్ అవుతున్నారు.అడ్డు అదుపు లేకుండా దూసుకెళ్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేక ప్రమాదాల బారిన పడుతున్నారు.ఇటీవల బక్క హేమ్లతండాకు చెందిన పదవ తరగతి విద్యార్థి ద్విచక్ర వాహనంపై రోడ్డుమీదకు రాగా అదుపుతప్పి మరో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు.ఈ ప్రమాదంలో ఆ విద్యార్థితో పాటు మరో వాహనంపై ఉన్న వ్యక్తులు గాయపడ్డారు.తాళ్ళ సింగారం గ్రామంలో విద్యార్థికి బైక్ కొనేలేదని ఉరివేసుకోని చనిపోవడం గమనహర్హం.. గ్రామాలలో రోడ్డు ప్రమాదాల సంఖ్య తరచూ పెరిగిపోతున్నాయని చెప్పొచ్చు. చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం కాక మరొకటి మైనర్ల డ్రైవింగ్..యుక్త వయసులో డ్రైవింగ్ విన్యాసాలు చేస్తూ,అధిక వేగం,మద్యం సేవించి బైక్ ఇతర వాహనాలు నడపడం నిబంధనల్ని బేఖాతరు చెయ్యడం వంటి కారణాలతో మైనర్లు అర్థాంతరంగా క్షతగాత్రులు అవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని వేదన మిగులుచుతున్నారు.ఆర్థిక స్తోమత అంతంతే ఉన్న అతిగారాబం కారణంగా తల్లిదండ్రులు లక్షలు పెట్టి బైకులు కొనుగోలు చేసి వారికి బహుమానంగా ఇస్తున్నారు.కానీ ముందున్న ప్రమాదాలు గ్రహించలేక పోతున్నారు.

**హడలెత్తిస్తున్న మైనర్లు**

పిల్లలు వాహనం నడుపుతున్నారని మురిసిపోయే తల్లిదండ్రులు మేల్కోనాలి. బైక్ నడపడంపై వారికున్న అవగాహన ఎంత..?మనం లేని సమయంలో ఎలా నడుపుతున్నారు అని ఆలోచించాలి.. వారి వయసుకు పరిమితమైన విచక్షణ ఉంటుంది రోడ్డుపై దుసుకెళ్ళడం తప్ప ప్రమాదాల గురించి ఆలోచన ఉండదు.

## ఏఐసీసీ నాయకుడికి సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** హనుమకొండ జిల్లా కేంద్రంలో మంగళ వారం నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు ని ఎంపిక ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏఐసీసీ నాయకుడు నవజ్యోతి పట్నాయక్, టీపీసీసీ పక్షాన అబ్జర్వర్స్ గా వచ్చిన గాలి అనిల్ కుమార్, దుర్గం భాస్కర్, ఎండీ. మక్బూద్ హైమద్, గుంజ రేణుక నారాయణలను కాంగ్రెస్ పార్టీ, ఎస్సీసెల్ కమిటీల తరపున ఘనంగా సన్మానించారు. పర కాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్ర మంలో మాజీ శాసన సభ్యులు మొలు గురి బిక్షపతి, టీపీసీసీ ఎస్సీసెల్ వైస్ ఛైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, సమన్వ య కమిటీ సభ్యులు కోయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సోద అనిత రామకృష్ణ, ఒంటెరు రామూర్తి, మడి కొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, పంచగిరి జయమ్మ, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, బొచ్చు భాస్కర్, గొట్టే రమేష్, మంద సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మీ సిలువేరు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడికి విద్యుత్ లైన్ పనులు



**నల్లబెల్లి, అక్టోబర్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ ప్రజల ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న దుర్గమ్మ గుడి వరకు కరెంట్ లైన్ ఏర్పాటుకు నేడు కొత్త లైన్ మంజూరు చేయబడింది.గ్రామ పంచాయతీ తరఫున సంబంధిత అధికారులకు డి.ఈ. ఏ.ఈ. లేఖ అందజేయడం ద్వారా అధికారికంగా ప్రతిపాదన సమర్పించగా, అధికారులు గ్రామ ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని దుర్గమ్మ గుడి వరకు కొత్త కరెంట్ లైన్ శాంక్షన్ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సపావత్ దేవు నాయక్ ప్రధాన పాత్ర పోషించారు. సహకారంతో గ్రామానికి అవసరమైన ఈ ప్రాజెక్టు ఆమోదం పొందినందుకు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డీలర్ భూక్యా వెంకన్న, గ్రామ నాయకులు మూడు మంజీలాల్, భూక్యా ఫుల్ సింగ్, బానోతు సాయిలు, ఏ ఎల్ ఎం రమేష్, కరెంట్ సిబ్బంది రమేష్, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

### సురక్ష బీమా యోజన పథకంలో

# ప్రతి ఒక్కరిని చేర్పించాలి




**మిర్యాలగూడ అక్టోబర్ 14 (నినాదం):** ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రతి ఒక్కరిని చేర్పించే విధంగా మెప్మా రిసోర్స్ పర్సన్స్ చొరవ చూపాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జై శ్రీనివాస్ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్ అత్యవసర సమావేశని కి హాజరై మాట్లాడుతూ సంవత్సరని కి ప్రీమియం 20 రూపాయలు మాత్రమే చెల్లించాలని అన్నారు.18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వాళ్లందరూ అర్హులు తెలిపారు .ప్రమాదవశాత్తు రెండు చేతులు రెండు పాదాలను చేయకుండా పోవడం , ఒక కన్ను చూపు పోవడం,ఒక చేయి, ఒక పాదం ఉపయోగంగా లేకుండా పోవడం . ఒక పాదం ఉపయోగించలేకపోయినట్లైతే వీరికి అర్హత కల్పిస్తామని అన్నారు. కుటుంబంలో ఎవరికైనా ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి ఈ స్కీము ప్రతి ఒక్కరికి ఉపయోగంగా ఉంటుందన్నారు జూన్ ఒకటో తారీకు నుండి మే 31 వరకు ఈ బీమా కవర్ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద అమెజాన్, మీ షో ,మీ జొమోటో, ఫ్లిప్కార్ట్ తదితర షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నటువంటి సేల్స్ మెన్స్ కూడా అర్హులే అని తెలియజేశారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో సభ్యులను చేర్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి యూనియన్ బ్యాంకు అధికారి నవీన్, మెప్మా టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్ ఉన్నారు .

### ఎన్జీ కళాశాల మైదానంలో

# సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తా

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 14( నినాదం) :** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయమై ఉదయపు నడక ద్వారా పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానం నల్గొండకు ఒక మంచి గుర్తింపు అని అన్నారు. ఎన్ జి కళాశాల మైదానంలో మంచి క్రీడా సౌకర్యాలను కల్పించే విషయంలో మున్సిపల్ లేదా జిల్లా యంత్రాంగం నిధులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు , ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి అత్యవసర సౌకర్యాలన్నిటిని కల్పించే విషయంపై దృష్టి సారిస్తామని ,ఇందుకుగాను సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి సమర్పిస్తే త్వరితగతిన వాటిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎన్ జి కళాశాల మైదానం స్థలాన్ని ఎవరు ఆక్రమించుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,వాకర్స్ అసోసియేషన్ నుండి బండారు ప్రకాష్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు , గోన రెడ్డి ,సౌరయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి ,సరళ తదితరులు ఉన్నారు.

### శ్రమ నీ ఆయుధం అయితే...

## విజయం నీ బానిస అవుతుంది



**మిర్యాలగూడ అక్టోబర్ 14( నినాదం):** శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది. జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మున్నీర్ అమ్మద్ షరీఫ్ అన్నారు. మంగళవారం జనయేత్రీ ఫౌండేషన్, పతం జలి నిత్య యోగ సాధన ఆధ్వర్యంలో స్థానిక యోగ శిబిరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రూప్ -1లో డిప్యూటీ కలెక్టర్ గా ఎం పికైన పూనాటి హర్షవర్ధన్ ని ఘనంగా సన్మా నించిన ఏర్పాటు చేసిన సన్మాన సభ లో ఒక లక్ష్యం నిర్ణ యించుకొని చిన్నప్పటినుండి మన లక్ష్య సాధన కోసం ఇష్టపడి చదివితే ఉన్నతమైన స్థానంలో రాణించి మన తల్లి దండ్రుల కల నిజం చేసి మనం చదివిన చదువు సమాజానికి ఉపయోగపడేలా మనం రేపటి తరానికి స్ఫూర్తి ప్రధాత గా నిలవాలని అలాగే విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం నిరంతరం తపనపడే గురువర్యులకు ఈ సభ ముఖంగా ధన్యవాదాలు తెలియచేసుకుం టున్నాం.

## థింక్-పేర్-షేర్ విధానంపై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### -కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్14 (నినాదం):** థింక్-పేర్-షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు థింక్-పేర్-పేర్ విధానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలో మౌనంగా ఉండేవాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పేర్ షేర్ విధానం అమలుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. థింక్-పేర్-షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. థింక్-పేర్- షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళ్ళు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ

### -డాక్టర్ తిరుపతిని సన్మానించిన మాచనపల్లి గ్రామస్తులు



**జమ్మికుంట ,అక్టోబర్ 14 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో ప్రతి నిత్యం నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తూ వారికి మెరుగైన వైద్యం అందిచాలానే పట్టుదలతో కృషిచేస్తున్నా మాచనపల్లి గ్రామ వాస్తవ్యులు సురక్ష హాస్పిటల్ డా కనవేన తిరుపతి హుజురాబాద్ జమ్మికుంట (ఐ ఎం ఏ )ప్రెసిడెంట్ గా ఎన్నికైనందున జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామస్తులు వివిధ పార్టీలకు సంబందించిన నాయకులు డాక్టర్ కానవేన తిరుపతి కి శాలువాలు కప్పి, పూల మాలలు వేసి వారిని సన్మానించారు. డాక్టర్ తిరుపతి రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొజ్జం తిరుపతిరెడ్డి మాజీ సర్పంచూలు కనువేన రాజమల్లు పర్లపల్లి రమేష్. మాజీ ఎంపిటిసి బిక్షపతి ముష్క సదయ ప్రకాష్.సత్తిరెడ్డి పర్లపల్లి నాగరాజు. బండారు తిరుపతి.రాజయ్య.నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండలంలో గంజాయి పట్టివేత



**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 14 (నినాదం):** జగిత్యాల జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో మంగళవారం గంజాయి పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. మేడిపల్లి పోలీసు వారికి మేడిపల్లి గ్రామ శివారులో ఒక వ్యక్తి అతని పేరు బద్దం నాగరాజు సాయి రెడ్డి, 26 కథలా పూర్ మండలం అనుమానంగా కనిపించగా అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 200 గ్రాముల గంజాయి దొరికినది. అట్టి వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఆయన కోరారు.గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా, వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.గంజాయి పట్టుకున్న మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డిని, కానిస్టేబుల్ నాగరాజుని మరియు సిబ్బందిని సురేష్ బాబు అభినందించారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 14 (నినాదం)** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్య ంలో రామగిరి, జూలపల్లి, ధర్మారం, మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్. ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెల్లిల్లి సమర్పించాలని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14(నినాదం):** ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మండల కేంద్రంతో పాటు దాబోలి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. గిరిజన ప్రాంతాలలో పేదలకు నాణ్యమైన గృహాలను సకాలంలో అందించడం ప్రభుత్వ లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని సిర్పూర్ (యు) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని జామిని గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన, విద్యా బోధన తీరు, హాజరు పట్టికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగు నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రెవెన్యూ, విద్యా శాఖ అధికారులు, సంబంధిత మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందించాలి

### వ్యాపారులతో ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, అక్టోబర్ 14 (నినాదం):** మార్కెట్ కు వచ్చే రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మార్కెట్ పాలకవర్గం అధికారులపై ఉందని చైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయము పాలకవర్గం అధ్యక్షతన పత్తి వ్యాపారస్తులు, ట్రేడర్లు, అర్తి దారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఇట్టి సమావేశం రాబోయే ముందస్తు ఖరీఫ్ మార్కెట్ సీజన్ లోవచ్చే పత్తి క్రయావిక్రయాల గురించి చర్చించడం జరిగినది. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మంచి గిట్టుబాటు ధరలు లభించాలని, మార్కెట్ యార్డులో ఏ ధర అయితే కేటాయించారో మిల్లు ల వద్ద కూడ అదే ధర ఉండేలా చూడాలని లేని యెడల మా పాలక వర్గం ద్రుష్టి కి వస్తే మీ పై తగిన చర్యలు తీసుకుంటామని వ్యాపారాస్తులకు తెలుపడం జరిగినది. రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఆరబెట్టి, శుభ్రపరిచి మంచి పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకవస్తే మంచి ధరలు లభిస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సీసీఐ కి మద్దతు ధర 8,110/- రూపాయలు ఉందని మీరు ముందుగా మీ యొక్క మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏ ఈ ఓ వద్దకి వెళ్ళి మీయొక్క ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, మీ యొక్క ఫోన్ కి ఓటీపీ వచ్చే ఫోన్ నెంబర్ చెప్పి స్లాట్ బుక్ చేసుకోవాలని, లేనిచో మీరు సీసీఐ వారికి పత్తి అమ్మలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ - చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, అర్తి దారులు, పత్తి ఖరీదు దారులు, ట్రేడర్లు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలకు దాసోహం ఆరాధ్య

### అభినందించిన సెయింట్ మేరీస్ ప్రిన్సిపల్ ఫాదర్ కాసు శౌరెడ్డి



**సుల్తానాబాద్, అక్టోబర్ 14(నినాదం):** ఉమ్మడిజిల్లాస్థాయిచదరంగపోటీలలోసుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో 8వతరగతి చదు వుతున్న విద్యార్థిని దాసోహం ఆరాధ్య ఎంపికైం దని ప్రిన్సిపల్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠ శాలలో ఈనెల 11న నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 14, అం డర్ 17 చదరంగ పోటీలలో జిల్లాలోని పలు మం డలాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ 14 విభాగంలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ పొంది, ఉమ్మడి జిల్లా స్థాయి పోటీ లకు ఎంపికైన ఆరాధ్య కు ప్రిన్సిపాల్ ఫాదర్ కాసు శౌరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని, చదరంగం క్రీడ తో విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పట్టుదల పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు.

## మంత్రిని కలిసిన పూదరి సత్తయ్య గౌడ్



**గోదావరిఖని అక్టోబర్ 14 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు ని, రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని ఎ ఐ సి సి అబ్జర్వార్ మంథని నియోజకవర్గంలో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్.

## అంబేద్కర్ విగ్రహ గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్ సంఘ రాష్ట్ర నేత మామిడిపల్లి బాపయ్య...

### మంచరామిలో అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడం హేళనమైన చర్య



**సుల్తానాబాద్,అక్టోబర్ 14 (నినాదం):** సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ జెండా గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలనిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షు లు, మాజీ సర్పంచ్,మామిడిపల్లి బాపయ్య, అం బేద్కర్ సంఘం సీనియర్ నేతలు సంకనపల్లి ల క్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీజేఐ గవాయిపై దాడికి నిరసనగా, మంచిరామి గ్రామంలో అంబేద్కర్ విగ్ర హాన్ని అడ్డుకోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ భా రత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగి పో తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రా జ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్క ర్ విగ్రహాన్ని మంచరామిగ్రామంలో ఏర్పాటు చేసేందుకు జెండా గద్దె నిర్మాణం చేస్తే, మంచరామి గ్రామానికి చెందిన ఇతర కులాల వ్యక్తులు రాత్రికి రాత్రే జెండా గద్దెను ధ్వంసం చేయడం, అధికారు లకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసునమోదు చేయలేద ని, స్వయంగా జిల్లా కలెక్టరే అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, అంబేద్కర్ విగ్రహాలు ఏ ర్పాటు చేయమని అంబేద్కర్ చెప్పాడా అంటూ హేళనగా మాట్లాడడం ఒక జిల్లా కలెక్టర్గా తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరుగు తున్న దాడులను అరికట్టాల్సిన అధికారులే వా రికి వత్తాసు పలుకుతూ, దళితులను అణిచివే స్తున్నారని, జిల్లా కలెక్టర్పై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సీ ఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఎస్సీ కమిషన్ నుండి సిఫార్సులు వ చ్చిన కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. వెంటనే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు అనుమతి మంజూరు చేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వ హించి దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మా మిడిపల్లి బాపయ్య, సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య, చిలుక రాజేశం, రామ స్వామి, శంకర్, రాజేశం, తిప్పారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## తేజస్ జూనియర్ కాలేజీలో జిల్లా స్థాయి ఆటల పోటీలు



**కరీంనగర్, అక్టోబర్ 14(నినాదం):** కరీంనగర్ జిల్లాలోని తేజస్ జూనియర్ కాలేజీలో 69వ ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో జరగబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలు ఈనెల 15,16 తేదీలలో అండర్ 14 ఖోఖో 15న అండర్ 17 క్రికెట్ సెలక్షన్ 16న తేజస్ జూనియర్ కళాశాల లో జరుగనుండగా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆసక్తి గల బాల, బాలికలు ఈ పోటీలో పాల్గొనవచ్చునని కళాశాల యాజమాన్యం చైర్మన్ సతీష్ రావు సూచించారు.

## మంచినీటి బావిని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



**సుల్తానాబాద్, అక్టోబర్ 14(నినాదం):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ మా నేరు డ్యాం గేట్లు ఎత్తగా గట్టెపల్లి మానేరు వాగు వరద ఉధృతి పెరగడం తో మంచినీటి బావిలో ఉన్న మోటర్లు కా లి పో వ డ ం తో మున్సిపల్ కమి షనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. బావి చు ట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోయి మోటార్లు కాలిపో వడంతో వరద తగ్గిన అనంతరం మంగళవారం గ ట్టెపల్లి మంచినీటి బావిలో గల మోటర్లు ను బాగు పరిచారు. గత వారం రోజులుగా మున్సిపల్ ప్రాం తంలోని ప్రజలకు త్రాగునీరు కు కొంత ఇబ్బందు లు ఎదుర్కోవడంతో మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అంతరాయం లేకుండా సరఫరా చేసి బావి లో ఉన్న మోటార్లను ఆధునికరించిన అనంతరం యధావిధిగా మంచినీరు అందించేందుకు చర్య లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. రాజ్ కుమార్, మంచినీటి సరఫరా సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ దుకాణాలకు నోటిఫికేషన్

### జిల్లాలో 154 దుకాణాలు మంజూరు

### దరఖాస్తులు మూడు లక్షలు



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 14 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త మద్యం విధానం 2025-27కు అనుగుణంగా, నల్గొండ జిల్లాలో మొత్తం 154 రిటైల్ మద్యం దుకాణాల (4 షాపులు) కేటాయింపునకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ లైసెన్స్ కాలం 2025 డిసెంబర్ 1 నుండి 2027 నవంబర్ 30 వరకు కొనసాగనుంది. జిల్లాలో కేటాయించబడిన 154 షాపుల్లో వర్గానికి 4, వర్గానికి 14, గౌడ సామాజిక వర్గానికి 34 షాపులు కేటాయించబడినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దరఖాస్తులు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం (రామగిరి, నల్గొండ), ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ -నల్గొండ (కేంద్రీయ విద్యాలయం సమీపంలో) మరియు ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయం (అబ్కారీ భవన్, నాంపల్లి, హైదరాబాద్) లలో స్వీకరించబడతాయి. దరఖాస్తుదారులు కనీసం 21 సంవత్సరాలు నిండిన వారు అయి ఉండాలి. ప్రతి దరఖాస్తుకు రూ. 3 లక్షలు (నాన్-రిఫండబుల్ ఫీజు) ను డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఛలాన్ రూపంలో సమర్పించాలి.' 'దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఎవరి ఒత్తిడి లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా, స్వయంగా నిర్భయంగా సమర్పించవలసి ఉంటుంది. ఎవరయినా సిండికేట్ రూపము తో ఏర్పడినట్లయితే, తక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడానికి కారణమయినచో, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలు చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. "దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అక్టోబర్ 18, 2025గా నిర్ణయించబడింది. తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాలు జిహెచ్ఎంసి పరిధిలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మరియు జిహెచ్ఎంసి మినహా మిగతా ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు నడపవచ్చును. తెలంగాణ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్ షాపులు నిర్వహించుకోవచ్చును.

## జగిత్యాల పట్టణంలో కుక్కల బెడద ..!

### -కలెక్టర్‌కు పిర్యాదు చేసిన కౌన్సిలర్





**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 14 (నినాదం):** జగిత్యాల పట్టణం లోని "48 వార్డులలో " ఉన్న కుక్కల బెడద తీవ్రంగా ఉందని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జయశ్రీ మంగళవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గత కౌన్సిల్లో గత కౌన్సిల్లో కుక్కల ప్రస్తావన చేయగా అప్పుడు కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని ప్రతి ఒక్క కుక్క కు ఆపరేషన్కు ఆయ్యే ఖర్చు కూడ పొందుపర్చి కౌన్సిల్ ఆమోదం తీసుకోవటం జరిగింద ని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రతి వార్డు తిరుగుతూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశామని చెప్పుతున్నారు కాని కుక్కలను పట్టే వారిని అడిగిన సందర్భంలో అన్నింటిని పట్టలేదు కేవలం 2,000 వేల కుక్కలను పట్టి ఆపరేషన్ చేశామని చెప్పారు. కాని, పట్టణం లో ఇప్పటికీ ప్రతి వార్డు లో చాల కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలకు, పెద్దలకు భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలకు రోగం వచ్చి " బొచ్చు లేని కుక్కలు " ఎన్నో తిరుగుతున్నాయి. కుక్కల నిర్మూలన తప్పని సరి అని "సుప్రీం కోర్టు" కూడ ప్రతి ఒక్క రాష్ట్రంకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు . ఈ మద్య కాలంలో రేబిస్ వ్యాధి సోకి చాల మంది చనిపోతున్నది మనం చూడటం జరుగుతుందన్నారు, ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రతి వార్డులతో తిరుగుతూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటి ని పట్టణానికి దూరంగా వదిలి పెట్టాలని లేకపోతే ప్రజలు బయట తిరిగే పరిస్థితి ఉండదు మరియు రాత్రి పూట విపరీతంగా అరుస్తూ సందులలో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నాయి కావున వెను వెంటనే కమీషనర్ (మున్సిపల్) ఆదేశాలు ఇచ్చి వెంటనే ప్రతి వార్డులో కుక్కలు పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

### -డా. బిఎన్. రావు హెల్త్ ఫౌండేషన్, నాక్ సంయుక్తంగా ప్రారంభించిన కార్యక్రమం




**కరీంనగర్, అక్టోబర్ 14(నినాదం):** డా. బిఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నాక్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం. మూడవ బ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించారు. కరీంనగర్ నాక్ కేంద్రాల్లో ఒక్కో బ్యాచ్‌కు 15 మంది చొప్పున, నిరుపేద మహిళలను ఎంపిక చేసి శిక్షణకు చేర్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ఒక నెల పాటు కొనసాగనుంది.. బిఎన్. రావు మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా శక్తిని మరింత ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అలాగే, నాక్ సంస్థతో కలిసి రానున్న రోజుల్లో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ ప్రాంతంలో 20 మంది అనుభవజ్ఞులైన భవన నిర్మాణ కార్మికులకు శిక్షణను కూడా నిర్వహించారు. ఈ శిక్షణ వారి జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా ఒక గొప్ప ముందడుగని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ తెలియజేశారు. డా. బ.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారానికి, శిక్షణా కార్యక్రమాలకు నాక్ అధికారులు అభినందనలు తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికేట్లు కూడా పంపిణీ చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిథులు సెక్రటరీ శ్రీమతి ఝాన్సీ, డా. పొలస రామ్ కిరణ్, గంగ, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్, నాక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుధాలు వీడేలా "ఆపరేషన్"
# లొంగిపోయిన వారికి "చేయూత"

ఎస్పీ ఎదుట ఆరుగురు మావోయిస్టులు లొంగుబాటు

ఈ ఏడాదిలో వీరితో కలిపి 326కి చేరిన సంఖ్య..

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

శాంతియుత జీవనం గడపాలని విజ్ఞప్తి చేస్తున్నాం..

ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్14(నినాదం):** మావోయిస్టులు ఆయుధాలు వీడేలా "ఆపరేషన్" చేస్తూ.. లొంగిపోయిన వారికి "చేయూత" అందజేసి వారి జీవితాలలో కొత్త అధ్యయనం తెచ్చేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ప్రత్యేక చొరవతో మంచి ఫలితాలు సాధిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఆరుగురు మావోయిస్టులు ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఒక మహిళా సభ్యురాలు ఉన్నారు. వీరితో కలిపి ఇప్పటి వరకు ఈ ఏడాదిలో 326 మంది లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ వివరించారు. భద్రాద్రి కొత్తిగూడెం జిల్లా పోలీసులు, 81 & 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇక పై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న ఆరుగురు మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కుంజం పాపారావు, లేఖం బండి, మాడ్వి కోస, పద్దం లక్మా, మాడ్వి లక్మా, దొడ్డి బుద్రు ఉన్నారు. వీరికి తక్షణ సాయంగా ఒక్కొక్కరికి



రూ.25వేల చొప్పున మొత్తం రూ.1.50లక్షలు అందజేశారు. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మిగతా మొత్తం చెక్కుల రూపంలో జమ చేయనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా సంవత్సరం జనవరి - 2025 నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 326 మంది మావోయిస్టు దళసభ్యులు పునరావాస సౌకర్యాలను పొందడం జరిగినది. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ సరెండర్ పాలసికి అనుకూలంగా ఆపరేషన్ చేయూత ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నది, దీనిలో భాగంగా మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ సభ్యులైన కుంకటి వెంకటయ్య, మోగిలిచెర్ల వెంకటరాజు, తొండె గంగ ఈ నెల 10న రాష్ట్ర డిజిపి ఎదుట లొంగిపోయినట్టు తెలిపారు. పునరావాసంలో భాగంగా వీరికి తెలంగాణ ప్రభుత్వం తరపుని ఒక్కొక్కరికి లొంగిపోయిన రోజున 20 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగినదని పేర్కొన్నారు.

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్ట్ పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారు. అదివాసి ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలు, వైద్యశాలలు, తాగునీరు, విద్యుత్తు సౌకర్యాలు చాలా అభివృద్ధి చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందన్నారు. ఆదివాసి ప్రజలకు విజ్ఞప్తి మీరు నమ్మకంతోనో లేదా భయంతోనే మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించినా ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవని, కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనమే పోలీసుల నినాదం అన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు పెడితే చర్యలు

### కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం):** జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు యాజమాన్యాలు ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఫీజు రీయింబర్స్మెంట్, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు యాజమాన్యాల ద్వారా కల్పిస్తున్న సమస్యలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యా శాఖ, వివిధ సంక్షేమ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఆయా జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాలలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, యాజమాన్యాలు కల్పిస్తున్న ఇబ్బందుల పై అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఇబ్బందులు కల్పించే పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు (6) బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు, ఎస్టీ విద్యార్థులకు (2) బెస్ట్ అవైలబుల్ పాఠశాలలతో ఒప్పందం చేసుకొని విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలతో మాట్లాడటం జరిగిందని, విద్యార్థులు అందరూ పాఠశాలల్లో చదువుకుంటున్నట్లు తెలిపారు.పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఇబ్బందులు సృష్టిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, బిసి.సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో నైతిక హ్యాకింగ్‌పై నైపుణ్య శిక్షణ





### ఇంజనీరింగ్‌లోని ప్రతిమ మేధస్సు డైటా సైన్స్

**పటాన్‌చెరు. అక్టోబర్ 14(నినాదం):** గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డైటా సైన్స్ (ఏఐఅండ్‌డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15 వరకు నైతిక హ్యాకింగ్ పై సాంకేతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గీతంలోని శిక్షణ, యోగ్యతాభివృద్ధి విభాగం ప్రోత్సహంతో, న్యూఢిల్లీలోని ఎద్యు స్కిల్స్ సౌజన్యంతో, ఏఐఅండ్ డీఎస్ విద్యార్థి విభాగం హ్యాక్ ఆప్స్ క్లబ్ సహకారంతో దీనిని నిర్వహిస్తున్నారు. కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల పర్యవేక్షణలో, ఏఐఅండ్‌డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వి. శిరీష నిర్వహణలో డాక్టర్ టి. శశివర్ధన్ ఈ మూడు రోజుల కార్యశాలను సమన్వయం చేస్తున్నారు. ఆచరణాత్మక నైపుణ్యాలు, సైబర్ భద్రత, నైతిక హ్యాకింగ్ పద్ధతులపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించి, వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని నిర్వహిస్తున్నారు.

## ధాన్యం తడవకుండా టార్పలిన్‌లు కప్పాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 14(నినాదం):** వర్షసూచనను దృష్టిలో ఉంచుకొని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,చిట్యాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అకాల వర్షం వల్ల వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని ,ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. సరైన తేమ వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యుల సారథ్యంలో ధాన్యం కొనుగోలును ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను రైతులు ధాన్యం ఎక్కువ తేమ లేకుండా, 17% తేమ మీంచకుండా తాలు, తరుగు వంటివి లేకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్డీఓ వై .అశోక్ రెడ్డి, డి.ఎస్.ఓ వెంకటేష్ ,మార్కెటింగ్ ఏ డి ఛాయా దేవి ,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, అక్టోబర్ 14 (నినాదం) :** నాచారం డివిజన్ లోని ఈఎస్ఐ హాస్పిటల్ లోపల నుండి చాలా కాలంగా ఉన్న ఓపన్ నాలా పూడిక ఏర్పడి పూర్తిగా డ్రైనేజీలు రోడ్లపైకి ప్రవహించడంతో ఈ సమస్య పరిష్కారానికి 90 లక్షల రూపాయల వ్యయంతో భారీ వర్షపు నీటి డ్రైనేజీ నిర్మాణానికి, అన్నపూర్ణ కాలనీలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం రమేష్ బాబు మరియు నాచారం డివిజన్ బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు రామ్ రెడ్డి నగర్ కాలనీ సభ్యులు మరియు అన్నపూర్ణ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఓటీటీలోకి ఓజీ మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలీజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.






## అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరు

### టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ

ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరని కాజోల్ తెలిపారు.

## చిరుతో జత కట్టేందుకు
# వస్తున్న వెంకీ



టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.

## సినిమాల్లో విఎఫ్ఎక్స్
# కీలక భూమిక



ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.

యంగ్ హీరో కవిన్ విభిన్న కథలు ఎంచుకుంటూ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ఇటీవల 'కిస్' అంటూ లవ్ చిత్రంతో వచ్చి ప్రేక్షకులను అలరించాడు. కానీ హిట్ అందుకోలేకపోయాడు. ప్రస్తుతం కవిన్ 'మాస్క్' మూవీ పనులో ఫుల్ బిజీ అయిపోయాడు. ఈ సినిమాకు వి.కర్ణన్ అశోక్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ, బ్లాక్ మద్రాస్ ఫిలిమ్స్ బ్యానర్స్‌పై ఎస్పీ చొక్కలింగం, వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఇందులో కవిన్ సరసన ఆండ్రియా జెరెమియా, రుహాని శర్మ హీరోయిన్లుగా నటిస్తుండగా.. కార్లీ, బాల శరవణన్, విజె అర్చన చందోక్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'మాస్క్' అక్టోబర్ 31నథియేటర్స్‌లో విడుదల కానుంది. దీంతో చిత్ర బృందం మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేశారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్‌ను విజయ్ సేతుపతి చేతుల మీదుగా లాంచ్ చేయించారు. ఈ విషయాన్ని తెలుపుతూ రుహాని శర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "రతి ప్రపంచంలోకి అనుమతిస్తున్నాను. హృదయం నుంచి నేరుగా ఒక భాగం. ఆమెను కలవడానికి, అనుభూతి చెందడానికి సిద్ధంగా ఉండండి. మీరు రతితో ప్రేమలో పడటాన్ని చూసేందుకు నేను వేచి ఉండలేకపోతున్నాను" అనే క్యాప్షన్ జత చేసింది. రుహానీ శర్మ కోలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తుండటంపై.. వెల్‌కమ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



## రతితో ప్రేమలో పడేందుకు..
# సిద్ధంగా ఉండండి

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787